TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పోలగోని రాజేష్

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam సంపుటి : 2 సంచిక : 98 పేజీలు : 8 గురువారం 12 సెప్టెంబర్ 2024 వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931


# రేవంత్ రెడ్డికి చేతకావడం లేదు

- బీజేపీ గెలిస్తే కేసీఆర్‌కు చుక్కలు చూపించేవాళ్ళం: బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డి తోపు అనుకున్నాను.. కానీ కేసీఆర్‌ను జైల్లో పెట్టడం సాధ్యం కావడం లేదని వ్యాఖ్య
- బీజేపీ గెలిస్తే అంకుశం సినిమాలో లాగా కేసీఆర్‌కు చుక్కలు చూపించేవాళ్లమన్న సంజయ్
- కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు నో ఎంట్రీ బోర్డు పెట్టారన్న బీజేపీ ఎంపీ
- హైడ్రా ఒక హైడ్రామా అంటూ వ్యాఖ్యలు
- కేసీఆర్ ఢిలీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చారు.
- బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అంతు చూసేటోళ్లం,
- అంకుశం సినిమాలో రాంరెడ్డికి పట్టిన గతే కేసీఆర్ కుటుంబానికి పట్టేది
- కేసీఆరే దశమ గ్రహం నవగ్రహాలు చేయడం విడ్డూరం



హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తోపు అని అనుకున్నానని... కానీ కేసీఆర్‌ను జైల్లో పెట్టడం ఆయనకు సాధ్యం కావడం లేదని కేంద్ర సహాయమంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శేరిలింగంపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ సంగతి చూసేవాళ్లమన్నారు. అంకుశం సినిమాలో లాగా కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపించేవారమన్నారు. కానీ రేవంత్ రెడ్డికి చేతకావడం లేదన్నారు. ఢిల్లీకి వెళ్లి ఎవరిని పట్టుకోవాలో వారిని పట్టుకుంటే కథ క్లోజ్ అవుతుందన్నారు. ఇలాంటి విషయాల్లో కేసీఆర్ మాత్రం ఆరితేరిన వ్యక్తి అన్నారు. ఎక్కడ ఎవరి జుత్తు పట్టుకోవాలో... ఎక్కడ ఎవరి కాళ్లు పట్టుకోవాలో కేసీఆర్‌కు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పట్టిన దశమ గ్రహం కేసీఆర్... ఆయన నవగ్రహ యాగాలు చేయడమేంటని వ్యాఖ్యానించారు. - మిగతా3లో



## సీఎం రేవంత్ రెడ్డితో ఏపీ డిప్యూటీ సీఎం భేటీ

- రూ. కోటి విరాళాన్ని అందించిన పవన్ కల్యాణ్
- ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు, ఇతర అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం
- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనతో పవన్ భేటీ కావడం ఇదే తొలిసారి

# మంత్రివర్గ విస్తరణపై ఫోకస్!

- తెలంగాణ కేబినెట్ విస్తరణకు వేళాయే?
- హస్తినలో కాంగ్రెస్ హైకమాండ్‌తో మంత్రివర్గ విస్తరణపై రేవంత్ చర్చించనున్నట్లు సమాచారం
- మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం
- నామినేటెడ్, ఎమ్మెల్సీ స్థానాల భర్తీ, పీసీసీ చీఫ్ నియామకం పూర్తవ్వడంతో ప్రస్తుతం అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే
- కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులపై ఆశలు



హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి దాదాపు 10 నెలలు పూర్తి కావస్తోంది. ఇప్పటి వరకు సంపూర్ణంగా కేబినెట్ విస్తరణ జరగలేదు. ముహూర్తం ఖరారైందని విశ్వసనీయంగా తెలిసింది. బుధవారం ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ హస్తినలో కాంగ్రెస్ హైకమాండ్‌తో మంత్రివర్గ విస్తరణపై రేవంత్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. దీంతో పెద్దల చూపు ఎవరిపై ఉంటుందోనని కాంగ్రెస్ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. రేపు సాయంత్రం కాంగ్రెస్ హైకమాండ్‌తో రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతారని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. నామినేటెడ్, ఎమ్మెల్సీ స్థానాల భర్తీ, పీసీసీ చీఫ్ నియామకం పూర్తవ్వడంతో ప్రస్తుతం అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే పడింది. డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో 6 కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. - మిగతా3లో



## సిక్కులు, రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

- 'లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల్లో ప్రజలను తప్పుదారి పట్టించేలా అవాస్తవాలు చెబుతుండటం సిగ్గుచేటు.
- ఇది దేశ ప్రతిష్టను దెబ్బతీయడమే
- భారతదేశంలోని సిక్కులను గురుద్వారాలలో తలపాగాలు ధరించేందుకు అనుమతించడం లేదు
- ఎన్డీయే ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేయాలని అనుకుంటోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారం
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## పదేండ్లలో మోదీ సర్కార్ చేసింది శూన్యం




- ఎక్కడైనా బ్రిడ్జిని ప్రారంభిస్తే అది కుప్పకూలుతోంది
- అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభిస్తే ఆలయం నుంచి నీరు కారుతోంది
- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే



## తన స్కూటర్ రిపేర్ చేయలేదని ఓలా షోరూమ్‌ను తగలబెట్టాడు!

కర్ణాటకలోని కలబుర్గి పట్టణంలో ఘటన.. ఇటీవల ఓలా స్కూటర్ కొనుగోలు చేసిన నదీమ్ అనే యువకుడు

మూడు వారాలకే స్కూటర్ లో సాంకేతిక సమస్య


షోరూమ్ సిబ్బంది సరిగా స్పందించలేదంటూ యువకుడి ఆగ్రహం

షోరూమ్ పై పెట్రోల్ పోసి నిప్పంటించిన వైనం

-2లో

# ఇంటింటికీ ఇంటర్నెట్!

- గ్రామాల్లో మూడు నెలల పాటు టెస్టింగ్..?
- మారుమూల ప్రాంతాల్లో ఉండే ప్రజల వరకూ ప్రతి ఇంటికీ హైస్పీడ్ క్వాలిటీ ఇంటర్నెట్ అందించేందుకు సర్కారు కసరత్తు
- మూడు నెలల పాటు ఇంటర్నెట్ సర్వీస్ టెస్టింగ్ రెడీ
- ఆ మూడు నెలలు పైలెట్ ప్రాజెక్టు కింద ఫ్రీగా ఇంటర్నెట్ సర్వీసులతో పాటు కేబుల్ టీవీ ప్రసారాలను అందించనుంది
- బిడ్ దాఖలు చేసిన కంపెనీలు ఈ నెల13న ప్రజెంటేషన్



హైదరాబాద్

సీటీ జనం మొదలుకొని రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే ప్రజల వరకూ ప్రతి ఇంటికీ హైస్పీడ్ క్వాలిటీ ఇంటర్నెట్ అందించేందుకు సర్కారు కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా గ్రామాల్లో మూడు నెలల పాటు ఇంటర్నెట్ సర్వీస్ టెస్టింగ్ రెడీ అయింది. ఆ మూడు నెలలు పైలెట్ ప్రాజెక్టు కింద ఫ్రీగా ఇంటర్నెట్ సర్వీసులతో పాటు కేబుల్ టీవీ ప్రసారాలను అందించనుంది. ఆ తర్వాత అతి తక్కువ ధరకే ఆ సర్వీసులను ప్రొవైడ్ చేయనుంది. టీ ఫైబర్ గ్రిడ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అందించనున్న ఈ సేవలను ప్రైవేట్ సంస్థల ద్వారా ప్రజలకు చేర్చాలని సర్కారు భావిస్తున్నది. అందుకు అనుగుణంగా టెస్టింగ్ కోసం ఇప్పటికే టీఫైబర్ తరఫున తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ టీజీటీఎస్, కొద్ది రోజుల క్రితం షార్టర్మ్ టెండర్లను ఆహ్వానించింది. బిడ్ దాఖలు చేసిన కంపెనీలు ఈ నెల13న ప్రజెంటేషన్ ఇవ్వనున్నాయి. ఎంపికైన సంస్థలతో - మిగతా3లో




## వినేశ్ ఫోగట్ నామినేషన్

- రాజకీయాల్లోకి రావడం అదృష్టంగా భావిస్తున్నా
- సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి తాను పాటుపడతా
- శత్రువు బలహీనుడని ఎప్పుడూ అనుకోరాదు




## కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాల్లో దీపంలా మారింది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- రోడ్లపైకి విద్యార్థులు తెలంగాణలో కనిపిస్తున్నారు
- పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా గ్రాంట్స్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు
- విద్యా శాఖకు మంత్రి లేదు.. శాఖను దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి దిక్కు లేదు

హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాల్లో దీపంలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సార్లు లేని బడులు, లెక్చరర్లు లేని కాలేజీలు, చివరకు చాక్‌పీసులు-డస్టర్లులేని స్కూళ్లు, అద్దె చెల్లించలేదని కాలేజీకి తాళాలు, రోడ్లపైకి విద్యార్థులు తెలంగాణలో కనిపిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) ద్వారా కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో విద్యావ్యవస్థలో - మిగతా3లో

# సిక్కులు, రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో భాగంగా వర్జీనియాలో చేసిన ప్రసంగంలో సిక్కు మతస్థులు, రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తప్పుపట్టారు. రాహుల్ వ్యాఖ్యలు నిరాధారమని, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని, సిగ్గుచేటని అన్నారు. మొహబ్బత్ కీ దుకాణ్ నడుపుతున్నామని చెబుతున్న రాహుల్ ఇందుకు భిన్నంగా అబద్ధాల దుకాణం తెరిచారని వ్యంగ్యోక్తులు గుప్పించారు. "లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల్లో ప్రజలను తప్పుదారి పట్టించేలా అవాస్తవాలు చెబుతుండటం సిగ్గుచేటు. ఇది దేశ ప్రతిష్టను దెబ్బతీయడమే. భారతదేశంలోని సిక్కులను గురుద్వారాలలో తలపాగాలు ధరించేందుకు అనుమతించడం లేదని ఆయన చెబుతున్నారు. మత విధానాలను ఆచరించకుండా అడ్డుకుంటున్నారని అంటున్నారు. ఇది పూర్తిగా నిరాధారం, ఇందులో నిజం ఎంతమాత్రం లేదు" అని రాజ్‌నాథ్ ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. భారతదేశ సంస్కృతి పరిరక్షణలో సిక్కుల పాత్రను యావద్దేశం గుర్తించి, గౌరవిస్తుంటే వారి గురించి తప్పుడు ప్రకటనలు చేయడం విపక్ష నేతగా రాహుల్‌కు తగదని రాజ్‌నాథ్ హితవు పలికారు.

**రిజర్వేషన్లపై..**

ఎన్డీయే ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేయాలని అనుకుంటోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం మన ప్రధాని రిజర్వేషన్ సిస్టమ్‌ను పటిష్టం చేశారని చెప్పారు. ఇండియా–చైనా సరిహద్దు వివాదంపై వాస్తవాలను వక్రీకరించేలా అమెరికా గడ్డపై రాహుల్ నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. తద్వారా ప్రేమ దుకాణం నడుపుతామని చెప్పి అబద్ధాల దుకాణాన్ని రాహుల్ ప్రారంభించినట్టు కనిపిస్తోందని ఆక్షేపించారు. ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయకుండా రాహుల్ సంయమనం పాటించాలని సూచించారు.

# దేశ వ్యతిరేక కుట్రకు తెరలేపితే సహించం

## రాహుల్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి ఫైర్




అమెరికా పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కాషాయ పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో విపక్ష నేతని, దేశం బయట ఆయన భారత ప్రతిపక్ష నేత కాదని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె అన్నారు. దేశం వెలుపల మనమంతా ఒక్కటేనని, ఆయన ఇలా ఎందుకు అర్థం చేసుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. మంత్రి బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాహుల్ తీరును తప్పుపట్టారు. భారత్ ప్రతిష్టను మసకబార్చడం ద్వారా ఆయన ఉద్దేశం ఏంటని నిలదీశారు. దేశానికి వ్యతిరేకంగా ఏమైనా కుట్ర జరుగుతున్నదా తాము ఇలాంటి కుయుక్తులను సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇక అమెరికా పర్యటనలో రాహుల్ వ్యాఖ్యలను అంతకుముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా ఖండించారు. రాహుల్ విదేశీ పర్యటనలో అర్ధరహిత, నిరాధార, తప్పుదారి పట్టించే అవాస్తవాలను పదేపదే వల్లెవేస్తున్నారని రక్షణ మంత్రి తప్పుపట్టారు. రాహుల్ వ్యాఖ్యలు సిగ్గుచేటని, అవి దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. భారత్‌లో సిక్కులను గురుద్వారల్లో తలపాగాలను ధరించనీయడం లేదని, తమ మతాచారాలను పాటించకుండా నిరోధిస్తున్నారని రాహుల్ చెప్పారని ఇది పూర్తిగా సత్యదూరమని రాజ్‌నాథ్ సింగ్ ట్వీట్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వం రిజర్వేషన్లను తొలగించాలని కోరుకుంటున్నదని ప్రచారం చేశారని ఇది నిరాధార ఆరోపణని మంత్రి పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో చైనా సరిహద్దు విషయంలోనూ తప్పుదారిపట్టించే అవాస్తవాలను మాట్లాడారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రేమ దుకాణానికి బదులు అసత్యాల దుకాణం తెరిచారని ఎద్దేవా చేశారు. ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయడం ఆయన మానుకోవాలని హితవు పలికారు. విపక్ష నేతగా రాహుల్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

# కేజ్రీవాల్‌కు మళ్లీ నిరాశ..

# జ్యుడీషియల్ కస్టడీని పొడిగించిన కోర్టు



**ఢిల్లీ :** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని సెప్టెంబర్ 25 వరకు పొడగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయించింది. గతంలో మంజూరైన జ్యుడీషియల్ కస్టడీ గడువు నేటితో ముగిసింది. దీంతో కేజ్రీవాల్ తిహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టులోని స్పెషల్ జడ్జి కావేరీ బవేజా ముందు హాజరయ్యారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీని రూపొందించి అమలు చేసి కేజ్రీవాల్ నేరపూరిత కుట్రలో భాగస్వామి అయ్యారని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తన తాజా చార్జిషీట్‌లో ఆరోపించింది. 2021 మార్చిలో మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియా నేతృత్వంలో పాలసీని రూపొందించారని, దానికి కేజ్రీవాల్ మద్దతుగా నిలిచారని సీబీఐ పేర్కొంది. అయితే సీబీఐ వాదనలను ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది."లిక్కర్ స్కాం పేరు చెబుతూ.. నిందితుల నుంచి ఇప్పటి వరకు ఒక్క పైసా రికవరీ ఎందుకు చేయలేదు? 500 మంది సాక్ష్యులను విచారించి, 50 వేల పేజీల పత్రాలను దాఖలు చేసినప్పటికీ, ఏ ఒక్క ఆప్ నాయకుడు అవినీతి చేసినట్లు నిరూపించలేదు" అని పార్టీ ఓ ప్రకటనలో విమర్శించింది. కాగా, ఇదే కేసులో ఆప్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌కు సెప్టెంబర్ 11న బెయిల్ మంజూరైంది. సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు కేజ్రీవాల్‌తోపాటు దుర్గేష్ పాఠక్‌కు సమన్లు పంపింది. ఈ సమన్లపై స్పందించిన ఎమ్మెల్యే ఇవాళ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు. అనంతరం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు నిర్ణయించింది.

### విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించే వ్యాఖ్యలు : రాహుల్ గాంధీపై ఏక్‌నాథ్ షిండే ఫైర్


కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో బీజేపీ, ఆరెస్సెస్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల కాషాయ నేతలు భగ్గుమంటున్నారు. విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించేలా ఆయన వ్యాఖ్యలున్నాయని మండిపడుతున్నారు. రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ దేశంతో పాటు దేశ ప్రజలు, ప్రధాని నరేంద్ర మోదీపై విద్వేష వ్యాఖ్యలు చేస్తారని, తాను దీన్ని ఖండిస్తున్నానని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే అన్నారు. రిజర్వేషన్లను వ్యతిరేకించే రాహుల్ వైఖరి ఆయన వ్యాఖ్యల్లో బయటపడిందని ఆరోపించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగానికి రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అవమానకరమని వ్యాఖ్యానించారు. మరోవైపు రాహుల్ విదేశీ పర్యటనలో అర్ధరహిత, నిరాధార, తప్పుదారి పట్టించే అవాస్తవాలను పదేపదే వల్లెవేస్తున్నారని అంతకుముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తప్పుపట్టారు. రాహుల్ వ్యాఖ్యలు సిగ్గుచేటని, అవి దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. భారత్‌లో సిక్కులను గురుద్వారల్లో తలపాగాలను ధరించనీయడం లేదని, తమ మతాచారాలను పాటించకుండా నిరోధిస్తున్నారని రాహుల్ చెప్పారని ఇది పూర్తిగా సత్యదూరమని రాజ్‌నాథ్ సింగ్ ట్వీట్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వం రిజర్వేషన్లను తొలగించాలని కోరుకుంటున్నదని ప్రచారం చేశారని ఇది నిరాధార ఆరోపణని మంత్రి పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో చైనా సరిహద్దు విషయంలోనూ తప్పుదారిపట్టించే అవాస్తవాలను మాట్లాడారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రేమ దుకాణానికి బదులు అసత్యాల దుకాణం తెరిచారని ఎద్దేవా చేశారు. ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయడం ఆయన మానుకోవాలని హితవు పలికారు. విపక్ష నేతగా రాహుల్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.

## ఆక్రమించుకోవడానికి కర్ణాటక సీఎం సీటు ఖాళీగా లేదు



ఎవరో ఆక్రమించుకోవడానికి కర్ణాటక సీఎం సీటు ఏమీ ఖాళీగా లేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ముడా (మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. హైకోర్టులో ఈ అంశంపై విచారణ జరుగుతోంది. ముడా కుంభకోణంపై విచారణ నేపథ్యంలో ఆయన సీఎం పదవి నుంచి వైదొలిగితే తదుపరి సీఎం ఎవరు అనే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. కర్ణాటకలో సీఎం పదవి ఖాళీగా లేదని, దీనిపై ఇంత వరకు ఎవరూ ప్రకటన కూడా చేయలేదన్నారు. సీఎం పదవి ఖాళీగా లేనప్పుడు ఇంకా కొత్తగా ఎవరు ముఖ్యమంత్రి అవుతారు? అని ప్రశ్నించారు. తానే సీఎంగా కొనసాగుతానని, ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదన్నారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగాల్సి వస్తే సీఎం పదవికి పోటీ పడుతున్న మంత్రులు, సీనియర్లను కట్టడి చేయాలని రాహుల్ గాంధీకి పార్టీ నేతల బృందం లేఖ రాసింది. ఈ క్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య పైవిధంగా సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి పదవిపై వస్తున్న ఊహాగానాలకు చెక్ పెట్టాలని కర్ణాటక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ భండారి, ఎమ్మెల్సీ దినేశ్ గూలిగౌడ... పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను కోరారు.

## సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్‌పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం



**కోల్‌కతా :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌ను కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ప్రచారం చేశారనే ఆరోపణలపై పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణనగర్ సమీపంలోని ఫుల్బరీకి చెందిన సుజిత్ హల్దార్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు బుధవారం వెల్లడించారు. ప్రధాన న్యాయమూర్తిని అగౌరవ పరచాలని అతడు ఉద్దేశ్య పూర్వకంగా ఈ విధంగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. అలాగే సుప్రీంకోర్టు గౌరవాన్ని సైతం సుజిత్ కించ పరిచేలా సోషల్ మీడియాలో ఫేక్ వార్తలను ప్రచారం చేస్తున్నాడన్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ఫేక్ వార్తలను షేర్ చేయవద్దంటూ ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కృష్ణనగర్ పోలీసులు స్పష్టం చేశారు. ఇటీవల.. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌లా ఓ వ్యక్తి తనను తాను పరిచయం చేసుకుంటూ క్యాబ్ ఛార్జీల కోసం సోషల్ మీడియాలో నగదు అడిగిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన స్క్రీన్ గ్రాబ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనపై సుప్రీంకోర్టు రిజిస్ట్రీ.. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఏం జరిగిందంటే..

హాల్లో.. నేను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని. తాను అత్యవసరంగా కోలిజియం సమావేశానికి హాజరుకావాల్సి ఉంది. కానీ కన్నాట్ ప్లేస్‌లో చిక్కుకుపోయాను. క్యాబ్‌లో వెళ్లేందుకు తనకు రూ. 500 పంపండి. కోర్టుకు చేరుకోగానే.. ఆ నగదు తిరిగి పంపిస్తానంటూ స్పష్టం చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అయింది. సోషల్ మీడియాలో ఈ నోట్ చూసి సాక్షాత్తు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి. వై. చంద్రచూడ్ సైతం అవాక్కైన సంగతి తెలిసిందే.

## కథువా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం




**ఉదంపూర్:** జమ్మూకశ్మీర్‌లోని కథువాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదుల ఆపరేషన్ కొనసాగుతున్నట్టు 'రైజింగ్ స్టార్ కార్ప్స్' సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. నిర్దిష్టమైన సమాచారం మేరకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయని, కథువా–బసంత్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని డిఫెన్స్ పబ్లిక్స్ రిలేషన్స్ అధికారి ఒకరు తెలిపారు. భద్రతా బలగాల కాల్పుల్లో హతులైన ఇద్దరు ఉగ్రవాదులను పాక్ పౌరులుగా గుర్తించామని, వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి, తినుబండారాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వీటిలో మోడ్రన్ రైఫిల్స్, గ్రనేడ్లు, ఇతర మారణాయుధాలు ఉన్నట్టు అధికారులు చెప్పారు. పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నట్టు తెలిపారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఈనెల 18 నుంచి మూడు దశల్లో ఎన్నికలు జరుపుతున్న నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ భద్రతా బలగాలు అప్రమత్తమవుతూ ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి.

## తన స్కూటర్ రిపేర్ చేయలేదని ఓలా షోరూమ్ ను తగలబెట్టాడు!



కర్ణాటకలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. తన స్కూటర్ రిపేర్ చేయలేదన్న కారణంతో ఓ యువకుడు ఏకంగా ఓలా షోరూమ్‌నే తగలబెట్టాడు. కలబుర్గి పట్టణంలోని ఓలా షోరూమ్ లో మహ్మద్ నదీమ్ అనే యువకుడు స్కూటర్ కొనుగోలు చేశాడు. మూడు వారాలు తిరగకముందే స్కూటర్ లో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో నదీమ్ తన స్కూటర్ ను ఓలా షోరూమ్ కు తీసుకెళ్లాడు. అయితే, షోరూమ్ సిబ్బంది సరిగా స్పందించలేదంటూ ఆ యువకుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో ఓలా షోరూమ్ పై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దాంతో, షోరూమ్ లోని 6 స్కూటర్లు దగ్ధమయ్యాయి. షోరూమ్ సిబ్బంది ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నదీమ్ ను అదుపులోకి తీసుకున్నారు. ఓలా షోరూమ్ తగలబడుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తోంది.

## పదేండ్లలో మోదీ సర్కార్ చేసింది శూన్యం




పదేండ్లలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అసంతృప్తి వ్యక్తం చేశారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన ఖర్గే బుధవారం శ్రీనగర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గత పదేండ్లలో బీజేపీ చేసింది శూన్యమని, ఎక్కడైనా బ్రిడ్జిని ప్రారంభిస్తే అది కుప్పకూలుతోందని, అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభిస్తే ఆలయం నుంచి నీరు కారుతోందని వ్యాఖ్యానించారు. ప్రతిచోటా మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని, పవిత్ర హస్తంతో ప్రారంభోత్సవం చేయాలని ప్రజలు అంటున్నారు, ఇప్పుడు అది పవిత్ర హస్తమో, మరే హస్తమో నాకు తెలియడం లేదని అన్నారు. ఇక అనంత్‌నాగ్‌లో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అంతకుముందు ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఇవాళ దేశంలో మైనారిటీ ప్రభుత్వం కొలువుతీరిందని, లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ 400కుపైగా స్థానాలు గెలుచుకుంటామని ప్రగల్భాలు పలికిందని గుర్తుచేశారు. మరి మీ 400 సీట్లు ఎక్కడున్నాయని ఎద్దేవా చేశారు. 400పైగా సీట్లు సాధిస్తామని డప్పు కొట్టుకున్న కాషాయ పార్టీకి అతికష్టం మీద 240 స్థానాలే దక్కాయని వ్యాఖ్యానించారు. తమకు మరో 20 సీట్లు వచ్చిఉంటే ఈ నేతలంతా జైల్లో మగ్గేవారని, వారికి అదే సరైన ప్రదేశమని ఖర్గే పేర్కొన్నారు. అందుకు వారు అర్హులని పరోక్షంగా కాషాయ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మోదీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అసమర్థ కూటమిగా మారిందని అన్నారు.

## వినేశ్ ఫోగట్ నామినేషన్



**ఛండీగఢ్:** రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫోగట్ హర్యానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ ఎస్ హుడా, ఇతర నేతలు పాల్గొన్నారు. అనంతరం వినేశ్ ఫోగట్ మీడియాతో మాట్లాడుతూ, రాజకీయాల్లోకి రావడం అదృష్టంగా భావిస్తున్నానని, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి తాను పాటుపడతానని తెలిపారు. జులానా ప్రజలు తనపై చూపుతున్న ప్రేమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. శత్రువు బలహీనుడని ఎప్పుడూ అనుకోరాదని తాను రెజ్లింగ్ నుంచి నేర్చుకున్నానని, అదే స్ఫూర్తితో తాను రాజకీయాల్లోనూ కష్టపడతామని చెప్పారు. జులానా ప్రజలు తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణకు ప్రతిగా వారి సంక్షేమానికి తాను పాటుపడతానని తెలిపారు.

## 'రాహుల్‌పై కూడా వినేష్ ఫోగట్ లైంగిక వేధింపు ఆరోపణలు చేయవచ్చు'..


### బ్రిజ్ భూషణ్ వివాదస్పద వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** బీజేపీ మాజీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మరోసారి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వినేష్ ఫోగట్ ఆ పార్టీ నేత రాహుల్ గాంధీపై కూడా లైంగిక వేధింపు ఆరోపణలు చేయవచ్చంటూ జోక్ వేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు గత ఏడాది మహిళా రెజర్లు ఆరోపించారు. బ్రిజ్ భూషణ్‌పై చర్యలకు డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రెజర్లు చేపట్టిన నిరసనకు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా నేతృత్వం వహించారు. కాగా, రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుఫున వినేష్ ఫోగట్ పోటీ చేస్తున్నది. అలాగే బజరంగ్ పునియా ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరించనున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరిని పావులుగా కాంగ్రెస్ పార్టీ వాడుకుంటున్నదని బ్రిజ్ భూషణ్ ఇటీవల విమర్శించారు. దీంతో ఆయనకు బీజేపీ వార్నింగ్ ఇచ్చింది. హర్యానా ఎన్నికల నేపథ్యంలో వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని సూచించింది.

# ఇంటింటికీ ఇంటర్నెట్!

-మొదటిపేజీ తరువాయి

మూడు నెలలపాటు టీఫైబర్ ఒప్పందం చేసుకుని హైస్పీడ్ ఇంటర్నెట్తో పాటు కేబుల్ టీవీ ప్రసారాలను అందించనుంది. ఆ తర్వాత కూడా సంస్థలు తమ ఒప్పందాన్ని పొడిగించుకునే అవకాశం కల్పించింది. మొత్తం మీద 33 జిల్లాలను 10 జోన్లుగా విభజించి ఇంటర్నెట్ను ప్రజల గుమ్మం వరకు తీసుకెళ్తారు. ఈ టెస్టింగ్ అయిపోయిన తర్వాత అతి తక్కువ ధరకే ప్రజలకు ఇంటర్నెట్, కేబుల్ టీవీ సర్వీసులను సర్కారు అందించనుంది. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలు లబ్ధి పొందేలా ఈ స్కీంను సర్కారు తీసుకొస్తున్నది.



మూడు నెలలపాటు ఫ్రీ:

ఇంటర్నెట్, కేబుల్ టీవీ ఇన్స్టాలేషన్ను సర్కారు ఫ్రీగా చేపట్టనుంది. టెండర్ల ద్వారా ఎంపికైన సంస్థకు ఇంటర్నెట్ ఇన్స్టాలేషన్, మారుమూల ప్రాంతాల వరకు ఓఎఫ్సీ కేబుల్స్ వేసి ప్రజలకు ఇంటర్నెట్ అందించే బాధ్యతలు అప్పగించనుంది. ఇందుకోసం సీపీఈ చార్జీలను టీఫైబర్ ద్వారా ప్రభుత్వం చెల్లించనుంది. తొలి మూడు నెలల పాటు సర్వీసులను ప్రజలకు ఫ్రీగా అందించనున్న సర్కారు.. ఆ చార్జీలను టెండర్లలో సెలెక్ట్ అయిన సర్వీస్ ప్రొవైడర్లకు చెల్లిస్తుంది. ఆ తర్వాత అతి తక్కువ ధరలకే ఇంటర్నెట్తో పాటు కేబుల్ టీవీ సర్వీస్లను అందిస్తుంది. గ్రామాల్లో నెట్వర్క్ కోసం ప్రత్యేకంగా గ్రిడ్ఏర్పాటు చేయనున్నారు. ఎంపికైన సంస్థలు టీఫైబర్ నెట్వర్క్ ఓఎఫ్సీ కేబుల్స్ ద్వారా గ్రామాల్లోని ఇండ్లకు కనెక్టివిటీని అందించాల్సి ఉంటుంది. లేదంటే గ్రామాల్లో ఇప్పటికే ఉన్న కేబుల్ ఆపరేటర్ల ద్వారా కూడా ఎంపికైన సంస్థలు ఒప్పందం చేసుకునేందుకు సర్కారు వెసులుబాటు కల్పించింది.

అయితే సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్ ఎస్ఎల్ఏ, లో చేసుకున్న ఒప్పందాల ప్రకారం సర్వీస్లో ఫెయిల్ అయ్యే సంస్థలకు సర్కారు పెనాల్టీలు వేయనుంది. కేటగిరీని బట్టి 5 నుంచి 20 శాతం వరకు పెనాల్టీ విధించనుంది. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఇంటర్నెట్ సర్వీసులను అందించాలన్న ఉద్దేశంతోనే సర్కారు ఈ నిబంధన పెట్టింది.

ప్రభుత్వ సంస్థలకు కూడా:

ఎంపికైన సంస్థల ప్యాకేజీలో భాగంగా బేసిక్ టీవీ ఛానల్స్తో పాటు డబ్బులను చెల్లించే చానెళ్లనూ హెచ్డీ క్వాలిటీలో అందించాల్సి ఉంటుంది. కనీసం 20 ఎంబీ పీఎస్ స్పీడ్ కు తగ్గకుండా ఇంటర్నెట్ అందించాలి. 500 జీబీ వరకు అదే స్పీడ్ ఇంటర్నెట్ ఇవ్వాలి. పరిమితి దాటితే 2 ఎంబీ పీఎస్ స్పీడ్ తో ఇంటర్నెట్ సేవలు అందించాలి. అలాగే జీ2 సీ ప్రభుత్వం నుంచి పౌరులకు అందించే సేవలు టీశాట్, రిమోట్ ఎడ్యుకేషన్ వంటి గవర్నమెంట్ టు గవర్నమెంట్ సేవలకూ ఇంటర్నెట్ సౌలతులను సంస్థలు మెరుగుపరచాల్సి ఉంటుంది. జీ2 సీ సర్వీస్ ఒప్పందంలో భాగంగా గ్రామాల నుంచి పట్టణ స్థాయి, వరకు ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్. అందించాల్సి ఉంటుంది. వీడియో కాన్ఫరెన్స్ కోసం ఒక్కో గ్రామంలో కెమెరాతో కూడిన 23 డిస్ప్లేలకు గరిష్ఠంగా 5 డిస్ప్లేలకు ఇంటర్నెట్ ఇవ్వాలి. దానితో పాటు 27 డిస్ప్లేతో పాటు కీబోర్డు, మౌస్, టీవీ యాప్స్ అందజేయాలి. రిమోట్ యూజర్ శాంపిల్ కోసం ప్రతి గ్రామంలో ఐదు ట్యాబ్స్ను -ఇచ్చి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి.

# రేవంత్ రెడ్డికి చేతకావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

తమపై నాన్ బెయిలబుల్, రౌడీషీట్ కేసులు పెట్టిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ఓ వైపు వరదలకు తెలంగాణలోని ప్రజలు అల్లాడిపోతుంటే కేసీఆర్ మాత్రం రీఎంట్రీ కోసం యాగాలు చేయడం ఏమిటన్నారు. కేసీఆర్కు ప్రజలు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారని ఎద్దేవా చేశారు. అసలు కేసీఆర్ బయటకే రావడం లేదన్నారు. హైడ్రాతో మంచి జరుగుతోందా... చెడు జరుగుతోందా? కానీ ఈ అంశంపై ఆయన స్పందించలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను కూల్చుతున్నారు సరే... మరి అనుమతులు ఇచ్చిన వారి సంగతి ఏమిటని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.



సభ్యత్వ నమోదు విషయంలో అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ. ఇన్సూరెన్స్, ఇతర తాయిలాల ఆశ చూపకుండా సభ్యత్వ నమోదు చేయిస్తున్న పార్టీ బీజేపీ. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏ డివిజన్ లో అత్యధికంగా సభ్యత్వాన్ని నమోదు చేస్తారో, ఆ డివిజన్ లోని బీజేపీ నాయకులందరినీ ఘనంగా సన్మానిస్తాం. 2028లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా, అంతకుముందు జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వందకు వంద శాతం మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం. ఎంఐఎం గోడదూకే పార్టీ. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొంది. రాబోయే ఎన్నికల్లో ఆ మూడు పార్టీలు ఒక్కటై పోటీ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ ఎన్నికల్లో గెలుపు మనదే. జీహెచ్ఎంసీని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కేసీఆర్, రేవంత్ రెడ్డి, ఒవైసీ ఒక్కటై పోటీ చేసినా బీజేపీ ఎదుర్కొవడంతోపాటు గెలిచి తీరుతాం. జీహెచ్ఎంసీ ఎవడి అయ్య జాగీరు కాదు. ఎంఐఎం పార్టీ ఆనవాళ్లు లేకుండా చేస్తాం. తెలంగాణలో ఎంఐఎం ఆనవాళ్లు లేకుండా చేస్తాం.

# ఉప ఎన్నికల్లో సత్తా చూపిస్తాం

**హైదరాబాద్ :** ఫిరాయింపు ఎమ్మెల్యేలపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరిస్తోంది. త్వరగా నిర్ణయం తీసుకోవాలంటూ బుధవారం అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులును కలిశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై హైకోర్టు వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని సెక్రెటరీకి తెలిపారు. సమావేశం తర్వాత తెలంగాణ భవన్లో ఎమ్మెల్యేలు వివేకానంద, కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దానం నాగేందర్తో పాటు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై కాలయాపన చేయకుండా చర్యలు ప్రారంభించాలని అసెంబ్లీ సెక్రెటరీకి వినతిపత్రం ఇచ్చామన్నారు వివేకానంద. అలా కాదని టైం పాస్ చేసేలా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలంటే ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలపై పిటిషన్ స్పీకర్ కార్యాలయంలో పెండింగ్లో ఉందన్నారు. అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై తమకు గౌరవం ఉందని, ఆయన తన గౌరవాన్ని తగ్గించుకునే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని దేశం మొత్తం రాహుల్ గాంధీ చెప్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.




అరికెపూడి గాంధీ ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు.హైకోర్టు తీర్పు తర్వాత బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని, వారిని రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. పది మంది ఎమ్మెల్యేల భవిష్యత్కు రాజకీయ సమాధి కట్టారని వ్యాఖ్యానించారు వివేకానంద. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం తథ్యమని, పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అనేలా ఉందని సెటైర్లు వేశారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలు వస్తాయని తెలిసి పార్టీ మారిన ఎమ్మెల్యేలు గజగజ వణుకుతున్నారని అన్నారు. పూటకో పార్టీ మారే దానం నాగేందర్ బిచ్చగాడు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన శాశ్వతంగా మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోతారని, కడియం శ్రీహరి పచ్చి మోసగాడు అంటూ మండిపడ్డారు. పొద్దున కేసీఆర్ దగ్గర బ్యాగులు తీసుకుని వెళ్లి సాయంత్రం కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపించారు. అరికెపూడి గాంధీ తాను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని అంటున్నారని, మాట మార్చారని మండిపడ్డారు. స్పీకర్ నిర్ణయం దాకా ఆగకుండా ఫిరాయించిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉప ఎన్నికలను ఎదుర్కోవాలని సవాల్ చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆ పది సీట్లలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు కౌశిక్ రెడ్డి. కేసీఆర్ విడిగా ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యేను చేర్చుకున్నారని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. కేసీఆర్ హయాంలో బీఆర్ఎస్ఎల్పీలో సీఎల్పీ విలీనం జరిగిందని స్పష్టం చేశారు. అరికెపూడి గాంధీ తమ పార్టీ సభ్యుడు అయితే తెలంగాణ భవన్కు రావాలని అన్నారు.

## మంత్రివర్గ విస్తరణపై ఫోకస్!

-మొదటిపేజీ తరువాయి



హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్లో చోటు కోసం పలువురు సీనియర్లు ప్రయత్నాలు చేస్తున్నారు.

**రేసులో ఉన్నది ఎవరు?**

కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే ఆదిలాబాద్ నుంచి గడ్డం వివేక్, వినేద్ ఉన్నారు. మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ మంత్రి పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయి?, అనూహ్యంగా ఇంకెవరైనా రేసులోకి వచ్చి పదవులు దక్కించుకుంటారా? అనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో రేపు (గురువారం) భేటీ కానున్నారు. వరద నష్టం అంచనా వివరాలు చెప్పి కేంద్ర సాయం కోరనున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ఏపీ డిప్యూటీ సీఎం భేటీ



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్లోని రేవంత్ నివాసానికి పవన్ కల్యాణ్ వెళ్లారు. రాష్ట్రంలోని వరద బాధితుల సహాయార్థం రూ. కోటి విరాళాన్ని ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఆ సహాయార్థానికి సంబంధించిన చెక్కును నేడు సీఎం రేవంత్ రెడ్డికి పవన్ కల్యాణ్ అందజేశారు. అనంతరం ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు, ఇతర అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనతో పవన్ భేటీ కావడం ఇదే తొలిసారి. తెలుగు రాష్ట్రాలకు పవన్ కల్యాణ్ రూ. 6 కోట్ల ఆర్థిక సాయాన్ని సెప్టెంబర్ 4న ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ, ఏపీకి రూ. కోటి చొప్పున, మిగతా రూ. 4 కోట్లు ముంపునకు గురైన 400 గ్రామాల్లో సహాయక చర్యల నిమిత్తం ప్రకటించిన విషయం విదితమే.

## కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాల్లో దీపంలా మారింది

-మొదటిపేజీ తరువాయి

ఉన్న సమస్యలకు సంబంధించిన పలు వార్త కథనాలను షేర్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా గ్రాంట్స్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని కేటీఆర్ విమర్శించారు. విద్యా శాఖకు మంత్రి లేడని.. శాఖను దగ్గర పెట్టుకున్న ముఖ్యమంత్రి దిక్కు లేడని అన్నారు. పదుల సంఖ్యలో ఢిల్లీకి చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి మీ సొంత నియోజకవర్గంలో అధ్యాపకులు లేక విద్యార్థులు టీసీలు తీస్కొని వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే విద్యా శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష జరిపి సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లల బంగారు భవిష్యత్తుతో చెలగాటం వద్దని హెచ్చరించారు.

## జైనూరు ఘటనపై లౌకిక వాదులు మౌనమేనా

**హైదరాబాద్ :** అంకుశం సినిమాలో విలన్ రామిరెడ్డికి పట్టిన గతే కేసీఆర్ కుటుంబానికి పడుతుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్. శేరిలింగంపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయాలకు సంబంధించి మాట్లాడారు. కేసీఆర్ కుటుంబాన్ని జైలులో వేయడం రేవంత్కు సాధ్యం కావడం లేదన్నారు. ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మాట్లాడుకుని వచ్చారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అంతు చూసేటోళ్లమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఆయన దశమ గ్రహమని, నవగ్రహాల పూజలు చేయడం విడ్డూరమని సెటైర్లు వేశారు. వరదలతో జనం అల్లాడుతుంటే ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్కు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారన్న బండి, ఇక రీ ఎంట్రీ కలేనని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారెంటీల హామీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరుతో కాంగ్రెస్ హైడ్రామా ఆడుతోందని విమర్శించారు. దేశ ప్రజలారా కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగండని పిలుపునిచ్చారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన డివిజన్ కార్యకర్తలను తాను సన్మానిస్తానని అన్నారు. ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ బీజేపీదేనన్న సంజయ్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పోటీ చేయడం ఖాయమని జోస్యం చెప్పారు. లౌకికవాదులారా జైనూర్ ఘటనపై నోరెందుకు మెదపడం లేదని, హిందూ పండుగలపై ఆంక్షలు పెడుతుంటే ఎందుకు స్పందించరని నిలదీశారు. జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించని వాళ్లు తన దృష్టిలో భారతీయులే కాదని స్పష్టం చేశారు. ఇక, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై స్పందించిన బండి సంజయ్, రిజర్వేషన్లపై నోటికొచ్చినట్లు మాట్లాడారని మండిపడ్డారు. రాహుల్ క్విట్ ఇండియా అంటూ నినదించారు. విదేశాలకు వెళ్లి భారత ఎన్నికల వ్యవస్థను విమర్శించడం కరెక్ట్ కాదని మండిపడ్డారు

# చంద్రబాబుకు హైకోర్టులో రిలీఫ్

**హైదరాబాద్ :** చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్న సమయంలో ఐఎంజీ అనే సంస్థకు కేటాయించిన భూములపై విచారణ చేయాలని దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. అక్రమాలు జరిగాయనడానికి ఆదారాల్లేవని హైకోర్టు స్పష్టం చేసింది. ఐఎంజీ భరత అనే సంస్థకు చంద్రబాబు ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం ద్వారా భూములు కేటాయించింది. క్రీడా సంబంధిత అంశాల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచేందుకు అమెరికాకు చెందిన ఐఎంజీ కంపెనీ సబ్సిడరీ అయిన ఐఎంజీ భరతకు భూములు కేటాయించారు. తర్వాత చంద్రబాబు ఓడిపోయారు. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆ కేటాయింపుల్ని రద్దు చేశారు.అయితే ఆ భూముల కేటాయింపులో అక్రమాలు జరిగాయని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత ఈ భూముల కేటాయింపులపై విచారణ చేయించాలని 2012లో హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిని సీనియర్ జర్నలిస్టు ఏబీకే ప్రసాద్ , వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, న్యాయవాది శ్రీరంగారావు దాఖలు చేశారు. అంటే భూముల కేటాయింపులు కూడా రద్దు చేసిన తొమ్మిదేళ్ల తర్వాత అక్రమాలని పిటిషన్లు వేశారు. వీటిని ఇటీవల తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావుతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా చంద్రబాబు హయాంలో మంత్రిగా ఉన్న పి.రాములు కూడా ఇంప్లీడ్ అయి వాదనలు వినిపించారు. నిజానికి ఇదే అంశంపై మాజీ సీఎం జగన్ తల్లి విజయలక్ష్మి, కాంగ్రెస్ నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి దాఖలు చేసిన కేసులను న్యాయస్థానాలు గతంలో కొట్టేశాయి. అయితే ఆ విషయాలను దాచి పెట్టి మరోసారి పిటిషన్లు వేశారని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. భూముల కేటాయింపులు కూడా రద్దు అయ్యాయని..ఆ భూములన్నీ ప్రభుత్వం వద్దనే ఉన్నాయన్నారు. 21 ఏళ్ల క్రితం మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయానికి ఇప్పుడు దర్యాప్తు కోరడం పూర్తిగా రాజకీయ పరమైన కోణమేనని .. దురుద్దేశంతో దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేయాలని రాములు తరపు లాయర్ వాదించారు. భూములు కేటాయింపులో ఎలాంటి అక్రమాలు జరిగాయో చూపించలేకపోవడంతో గతంలో కూడా కోర్టులు కొట్టి వేశాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక విచారణలో ఏమైనా అక్రమాలు జరిగినట్టు తేలితే సీబీఐతో దర్యాప్తు చేయించేందుకు సిద్ధమని కేంద్రం తెలిపింది. అయితే ఎలాంటి ఆధారాలు చూపించలేకపోవడంతో పిటిషన్లను కొట్టి వేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. ఐఎంజీ భూముల పేరుతో చంద్రబాబు , టీడీపీపై విపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తూ



వస్తున్నాయి. గతంలో కోర్టులు కొట్టి వేసినా పిటిషన్లు దాఖలు చేస్తూ.. కోర్టుల్లో వాదించే వాదనలను హైలెట్ చేస్తూ.. వస్తున్నారు. నిజానికి ఒప్పందాన్ని వైఎస్ రద్దు చేయడంతో ఒక్క ఎకరం కూడా ఆ సంస్థకు పోలేదు. అయినా అక్రమాలు జరిగాయని రాజకీయ ఆరోపణలకు కోర్టుల్ని వేదికగా చేసుకుంటున్నారని టీడీపీ నేతలు ఎదురుదాడి చేస్తూ వస్తున్నారు.

# సంపాదకీయం

## అత్యాచారానికి మరణశిక్ష మార్గమా?

కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో ట్రైనీ మహిళా వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనతో దేశం మొత్తం ఆగ్రవేశాలు వ్యక్తమయ్యాయి. సరిగ్గా పుష్కరకాలం క్రితం ఢిల్లీలో జరిగిన నిర్భయ్ ఘటన సైతం ఇటువంటి ఆందోళనలకే దారితీసింది. మన దేశంలో ప్రతి గంటలో నలుగురు మహిళలు అత్యాచారం సంబంధిత ప్రమాదాలు ఎదుర్కొంటున్నట్లు స్వయంగా జాతీయ క్రైమ్ రికార్డులే స్పష్టం చేస్తున్నాయి. ఇటువంటి ఆందోళనకర పరిణామాలకు అత్యంత సులువైన పరిష్కారాలు కనుగొని, మొత్తం సమస్యను పక్కదారి పట్టించడంలో మన రాజకీయ నేతలు ఆరితేరారు. నిర్భయ్ సందర్భంగా ప్రధానంగా వినిపించిన నినాదం నిందితుడిని ఉరితీయాలని. ఆ తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఓ చట్టంలో అత్యాచారానికి మరణశిక్షను కూడా ప్రతిపాదించారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం అదే పని చేస్తున్నారు. వైద్యురాలి దుర్ఘటన వెలుగులోకి రాగానే ఆమె చేసిన మొదటి ప్రకటన నిందితుడికి ఉరితీయాలని కోరడమే. అసలు అటువంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? వ్యవస్థాగతంగా ఉన్నలోపాలు ఏమిటి? మహిళలకు రక్షణ కల్పించే మార్గాలు ఏమిటి? అనే అంశాలవైపు ఎవ్వరూ వెళ్లడం లేదు. మన దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ఇతర నేరాలలో 80 శాతానికి పైగా వారి ఇళ్లల్లో, వారు పని చేస్తున్న ప్రదేశాలలో, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులు, వారికి తెలిసిన వారి నుండే జరుగుతున్నాయి. అపరిచితుల నుండి ఎదురవుతున్న ప్రమాదాలు తక్కువ. నిర్భయ్ తర్వాత అత్యాచారం నేరానికి మరణశిక్ష విధించడం ద్వారా దేశంలో మహిళలపై అత్యాచారాలను తగ్గించగలిగారా? అత్యాచారం తర్వాత సాక్ష్యాధారాలు లేకుండా చేయడం కోసం మహిళలను హత్య చేయడం దేశంలో మరింతగా పెరుగుతూ వస్తోంది. అందుకు కారణాలు ఏమిటో ఆత్మపరిశీలన చేసుకొనే ప్రయత్నం జరగడం లేదు. ఇప్పుడు వైద్యురాలి మృతి దుర్ఘటనకు విరుగుడుగా మమతా బెనర్జీ అపరాజిత బిల్లు తీసుకొచ్చారు. అందులో నిందితుడికి మరణశిక్ష విధించడం కీలక అంశం. ఈ విధంగా మరణశిక్ష విధింపుకు అవకాశం వచ్చిన తర్వాత సాక్ష్యాధారాలు లభించడం కష్టం అవుతూ ఉండడంతో కోర్టులలో కేసులు నిలబడటం లేదు. మరోవంక, ప్రభుత్వం కేటాయిస్తున్న నిర్భయ్ నిధులు సక్రమంగా ఖర్చు కావడం లేదు. 70 శాతం వరకు కేటాయింపులు జరుగుతున్నా, వాటిని ఏమేరకు ప్రయోజనకరంగా ఖర్చు పెడుతున్నారో పర్యవేక్షణ కనిపించడం లేదు. సాధారణ మహిళా, శిశుసంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఖర్చు పెడుతున్నట్లు స్పష్టం అవుతుంది. ఎక్కడైనా ఘటన జరిగినప్పుడు ఓ అలజడిగామార్చి, రాజకీయ ప్రయోజనం పొందే ప్రయత్నం చేయడమే గాని, సమస్య లోతుపాతులు వెళ్లి, పరిష్కారాలు కనుగొనే ప్రయత్నం జరగడం లేదు.

ముఖ్యంగా మహిళలపై దారుణమైన హింసాయుత ఘటనలు జరిగినప్పుడు వ్యవస్థలు, అధికారుల జవాబుదారీతనం గురించి, బాధితులకు సత్వర న్యాయం కలిగించడం గురించి ఆలోచించడం లేదు. మరణశిక్షను చట్టంలో చేర్చడం ద్వారా కేవలం 'త్వరిత పరిష్కారం' కనుగొన్నామని ప్రజలను నమ్మించే ప్రయత్నం మాత్రమే చేస్తున్నారు. బెంగాల్‌లో, ఇతరత్రా వైద్యులు జరుపుతున్న ఆందోళనలతో సైతం ఇటువంటి ప్రశ్నలే ప్రాథమికంగా తలెత్తుతున్నాయి. భారతదేశంలో అత్యాచారంతో సహా లైంగిక హింసకు సంబంధించిన నేరాలకు సంబంధించిన చట్టాలు , నేర న్యాయ విధానాలను సంస్కరించడానికి 2012లో ఏర్పాటైన జస్టిస్ వర్మ కమిటీ, భారత లా కమిషన్ కూడా మహిళలపై హింసాత్మక కేసుల్లో మరణశిక్షను వ్యతిరేకించాయి. నేరాలకు మూలకారణాలను నివారించే విధానపరమైన, సంస్థాగత సంస్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశాయి. అయితే, ప్రభుత్వాలకు అటువంటి దూరదృష్టి గాని, ఆలోచనలు గాని ఉన్నట్లు కనిపించడం లేదు. నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన జస్టిస్ వర్మ కమిటీ ఎంతో లోతైన పరిశీలన జరిపి చేసిన సూచనలను అమలు పరచే ప్రయత్నాలు జరగడం లేదు. ఈ సందర్భంగా పోలీసు శిక్షణలో చేయవలసిన మార్పులు, చేపట్టాల్సిన పోలీస్ సంస్కరణలు, లైంగిక హింసకు సంబంధించిన నివేదికలు నమోదు చేయడం, దర్యాప్తు జరిపే విధానాల గురించి నిర్దుష్టమైన సిఫార్సులు చేశారు. కానీ ఇటువంటి సిఫార్సులను చెత్తబుట్టలో పడవేశారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు అనవసరమైన జాప్యాలు, భయం, శిక్షార్హత, అనిశ్చితి వాతావరణాన్ని మరింత పెంచేందుకే దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో కోల్‌కతాలో 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్యఘటనలో కేసు నమోదు దగ్గర నుంచి, విచారణ ప్రారంభం మొదలుకొని, సాక్ష్యాధారాలు చెరిపివేసే ప్రయత్నాలు నగ్నంగా జరపడంతో మన నేర న్యాయ వ్యవస్థ ఎంత దుర్బలంగా ఉందో స్పష్టంగా వెల్లడైంది.

ఇటువంటి ప్రమాదకరమైన వ్యవస్థాగత దుర్మార్గాలను సరిదిద్దే ప్రయత్నం చేయకుండా చట్టంలో కేవలం మరణశిక్ష విధించే అవకాశం కల్పించడం వల్లన ఎటువంటి ప్రయోజనం ఉండబోదని ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత, 2023, భారతీయ న్యాయ సురక్ష సంహిత, 2023, లైంగిక నేరాల నుండి పిల్లల నిరోధక చట్టం, 2012 సవరణలను కఠినతరం చేసే 'అపరాజిత' బిల్లును తీసుకురావడం ద్వారా పరిస్థితుల్లో చెప్పుకోదగిన మార్పు తీసుకొచ్చే అవకాశం ఏమాత్రం లేదు. కేవలం మహిళలపై అత్యాచారాలు, నేరాల విషయంలోనే కాకుండా చట్టాల నుండే మరణశిక్షలను తొలగించడం ద్వారా మొత్తం ప్రపంచం మరణశిక్షలు లేని సమాజం వైపు నేడు ప్రయాణం సాగిస్తోంది. ఇప్పటికే సుమారు 80 శాతం దేశాలలో మరణశిక్షను చట్టాల నుండి తొలగించడమో లేదా అమలు జరపకపోవడమో చేస్తున్నాయి. మన దేశంలో సైతం అతి అరుదైన కేసులలో మాత్రమే మరణశిక్షలను విధించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రపంచంలోని అన్ని మానవ హక్కుల సంస్థలు మరణ శిక్షలు వంటి అత్యంత అమానుషమైన శిక్షలను, మనుషుల ప్రాణాలను కాపాడాల్సిన నాగరిక ప్రభుత్వాలు స్వయంగా వారి ప్రాణాలను తీసుకోవడం తగదని స్పష్టం చేస్తూ వస్తున్నాయి. అందుకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. మొదటిగా, మరణశిక్షలు విధించడం ద్వారా నేరాలను తగ్గించవచ్చని ప్రపంచంలో ఎటువంటి అధ్యయనం నిరూపించలేదు. మరణశిక్షలను రద్దు చేసిన దేశాలలో నేరాల సంఖ్య పెరిగినట్లు గాని, మరణశిక్షను అమలు పరచడం ద్వారా నేరాల సంఖ్య తగ్గాయని గాని నిరూపితం కాలేదు. మరోవంక, న్యాయస్థానాలలో అమాయకులకు శిక్షలు విధించడం సహజంగా జరుగుతూ ఉంటుంది. కొద్దీ కాలం తర్వాత వారిపై ఆపాదించిన సాక్ష్యాధారాలు తప్పని, వారు నిర్దోషులని తేలితే అప్పటికే మరణశిక్ష విధిస్తే ఆ వ్యక్తికి తీవ్ర అన్యాయం జరిపినట్లే కాగలదు. అమెరికా వంటి దేశాలలో సైతం ఇటువంటి ఘటనలు అనేకం జరిగాయి. ఐక్యరాజ్య సమితి ఆమోదించిన చారిత్రాత్మక మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనలో గుర్తించబడిన, అత్యంత క్రూరమైన, అమానవీయ, అవమానకరమైన శిక్షలో గుర్తించిన విధంగా మరణశిక్షను జీవించే హక్కు ఉల్లంఘనగా భావించాల్సి ఉంటుంది. కఠిన శిక్షలు తీసుకొస్తున్నా కోర్టులలో శిక్షలు పడటం మాత్రం తగ్గిపోతున్నది. మూడు వంతుల కేసులలో నిందితులకు శిక్షలు పడటంలేదు. అంటే దర్యాప్తులో, ప్రాసిక్యూషన్‌లో తీవ్రమైన లోపాలను ఉన్నట్లు స్పష్టమవుతున్నది. ఇటువంటి మౌలిక అంశాల పట్ల ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదు. కలకత్తాలో వైద్యురాలి దుర్ఘటన జరగడానికి కొద్ది వారాల ముందు స్వయంగా గవర్నర్ రాజ్‌భవన్‌లో తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఓ మహిళా ఉద్యోగి తీవ్రమైన ఆరోపణలు చేసింది. రాజ్యాంగం కల్పిస్తున్న రక్షణలతో ఆ గవర్నర్ విచారణ నుండి తప్పించుకుంటున్నారు. కనీసం ఓ మహిళగా బాధితురాలు తనకు ఫిర్యాదు చేసినప్పుడు రాష్ట్రపతి ఆయనను సంజాయిషీ అడిగే ప్రయత్నం చేయలేదు. గత ఏడాది ఓ ఎంపి తమను లైంగిక వేధింపులకు గురిచేశారని మహిళా రెజర్లు ఢిల్లీలో తీవ్రమైన ఆందోళన చేస్తే సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే వరకు వారి ఆరోపణలపై పోలీసులు కనీసం కేసు నమోదు చేయలేదు. ఈ నెలలోనే వడోదరలో బిజెపి కార్పొరేటర్ ఒకరు పార్టీ ప్రముఖులు పాల్గొన్న సభ్యత్వ కార్యక్రమంలో ఓ నేత తనపట్ల అనుచితంగా ప్రవర్తించారని ఆరోపణ చేస్తే ఆ పార్టీ స్పందించకపోవడంతో ఆమె మీడియా ముందుకు రావాల్సి వచ్చింది.

# వైద్యుల ఉద్యమం నేర్పుతున్న పాఠాలు..



కోల్‌కతాలో వైద్యుల ఉద్యమం ఇంకా సద్దుమణిగినట్టు లేదు. ఒకవైపు, బెంగాల్ ప్రభుత్వం వైద్యుల్ని సమ్మె విరమించు కోమని అభ్యర్థిస్తోంది. మరోవైపు, వైద్యులు తమ డిమాండ్లకు ప్రభుత్వం నుండి పరిష్కారం లభించనంత వరకు సమ్మె విరమించుకొనే ప్రశ్నే లేదని బల్ల గుద్ది చెబుతున్నారు. సుప్రీంకోర్టు కూడా వారిని సేవల్లో చేరమని చెబుతోంది. ఇలా అంతా సందిగ్ధంగా ఉంది. కోల్‌కతా ఘటనలో జూనియర్ వైద్యుల కోణం లోనూ, ప్రజల కోణంలోనూ చూస్తే, తమ తోటి స్టాఫ్ అయినా ఒక వైద్యురాలు అత్యంత వేదనాభరితంగా, నిస్సహాయ స్థితిలో లైంగిక దాడికి గురై ప్రాణాలను కోల్పోయింది. ఇది వైద్యులూ, ప్రజలూ జీర్ణం చేసుకోలేకపోతున్నారు. పోలీసుల నుండి, ప్రభుత్వం నుండి మానవత్వంతో కూడిన స్పందన రావాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా కొన్ని ప్రయత్నాలు జరగడం జూనియర్ వైద్యులకూ, తీవ్రమైన దిగ్భ్రాంతిని కలిగించాయి. సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాల్సింది. కానీ ప్రభుత్వం తనను సస్పెండ్ చేయకుండా మరో మెడికల్ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా బదిలీ చేసింది. దాంతో పాటు, బాధితురాలు ఆత్మహత్య చేసుకుందని ఆత్మహత్య కథనాలు అల్లి శవ దహనం కూడా వీలైనంత వేగం చేయించేసి డబ్బు ఆశ కూడా చూపించే ప్రయత్నాలు జరిపించడం పట్ల జూనియర్ వైద్యులకు విపరీతమైన కోపం ఉంది. అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. మహిళలను గౌరవించే సామాజిక, సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి. ప్రభుత్వం కోణంలో చూస్తే, వైద్యులు హాస్పిటల్‌కి చాలా అవసరం. పేదలే ప్రభుత్వాసుపత్రులకు వస్తారు. డబ్బున్న వారూ, మధ్యతరగతీ సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. జూనియర్ వైద్యుల సమ్మె హాస్పిటల్ సేవలో సమస్యలను తెచ్చి పెట్టింది. రోగులు సరైన ట్రీట్మెంట్ లేక నిస్సహాయ స్థితిలో పడిపోవడం కూడా జరుగుతుంది. ఓపిడీలలో సరైన ట్రీట్మెంట్ దొరకడం లేదు. ఈ కారణాలన్నీ చూపిస్తూ, ప్రభుత్వం జూనియర్ వైద్యుల్నీ, మెడికల్ ట్రైనీలనూ వెంటనే తమ పనుల్లో చేరమని అభ్యర్థిస్తోంది. ఇక ప్రభుత్వం తరఫున వాదన ఏమిటంటే, పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కేసు సీబీఐ చేతుల్లోకి వెళ్లింది. సీబీఐ తన పని తాను చేసుకుంటోంది. కోర్టుల ఆధ్వర్యంలో కేసు నడుస్తోంది. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాల కోసం అపరాజిత చట్టాన్ని కూడా వీలైనంత తక్కువ సమయంలో తీసుకొచ్చింది. మహిళల సెక్యూరిటీ కోసం పాలనా పరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంది. మహిళా పోలీసుల్ని రాత్రి వేళల్లో నియమించబోతోంది. దాదాపు 7,000 మంది మూక ఆగస్టు 14 రాత్రి హాస్పిటల్ మీద పడి జూనియర్ వైద్యులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదంతా కూడా పాలనా యంత్రాంగం ఆశీర్వాదం లేకుండా జరుగుతుందా ? అన్న ప్రశ్న జూనియర్ వైద్యులకు మాత్రమే కాదు, ప్రజలకు కూడా వస్తోంది. అందుకే, జూనియర్ వైద్యులు సంబంధిత ప్రిన్సిపల్‌ని సస్పెండ్ చేయమని కోరుతున్నారు. అలానే, పూర్తిగా వైఫల్యం చెందిన పోలీస్ కమిషనర్‌ను కూడా తొలగించమని కోరుతున్నారు. దాంతో పాటు బాధితురాలికి జరిగిన అన్యాయం పట్ల సరైన న్యాయబద్ధమైన పరిష్కారం కోరుతున్నారు. ప్రభుత్వం నుండి సంతృప్తికరమైన సమాధానం రానంతవరకు సమ్మె ఆగేది లేదని జూనియర్ వైద్యులు చెబుతున్నారు. ఈ రెండు ఇలా ఉంటే, దగ్గర్లో దుర్గా పూజా కారణంగా అతిపెద్ద మార్కెట్ మిస్ చేసుకుంటున్న వ్యాపార వర్గాలు అత్యంత ఆందోళనలో ఉన్నాయి. దుర్గా పూజ ఒక పూజ మాత్రమే కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారం. ఈ వర్గం కూడా అత్యంత ఆవేదనలో ఉంది. ఈ వ్యాపారం మీద ఎన్నో వేలమంది ఉపాధి కోసం ఆధారపడి ఉన్నారు. అందుకే ఈ వర్గం కూడా కోపంతో ఉంది. సుదీర్ఘ కాలంలో ఏ ప్రభుత్వం ఉన్నా సరే, ఏ పార్టీ ఉన్నా సరే అనైతిక శక్తులు, అవినీతికర శక్తులు ఆ పార్టీలో ప్రవేశించడం, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగించడం మనకు తెలిసిందే. నేడు బెంగాల్‌లో కూడా అదే కనిపిస్తుంది. ఉపాధ్యాయుల నియామకం విషయంలో విపరీతమైన అవినీతి ఇంతకుముందు చూశాం. అప్పుడైనా సరే, పాలకవర్గం జాగ్రత్త పడాల్సింది. దాంతో పాటు హాస్పిటల్లలోనూ, రోడ్లమీద పర్మనెంటు పోలీసుల నిర్వహణ తగ్గి, కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డ్స్ నియామకం పెరిగింది. సివిక్ వాలంటీర్ల నియామకం పెరిగింది. వీరి జీతాలు చాలా తక్కువ. ఒక పెద్ద మెడికల్ కాలేజ్ పర్మనెంట్ పోలీసుల నిర్వహణలో ఉండడం వేరు. చూసీ చూడని కాంట్రాక్టు గార్డుల నియామకంలో, నిర్వహణలో ఉండడం వేరు. నేడు మన పాలకవర్గాలు చాలా రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితాలను అలవాటు చేసి ప్రజల్లో ప్రశ్నించే స్వభావం, నిరసించే గుణం తగ్గించేశారు. ఇలాంటి ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు ప్రపంచ బ్యాంకు సలహాలతో ముందుకు నడుస్తాయి. కాబట్టి, మనం వుయ్ వాంట్ జస్టిస్ అన్నప్పుడు ఒకవైపు బాధితురాలికి సరైన న్యాయం అందాలి. మరోవైపు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి హాస్పిటల్‌లోనూ సెక్యూరిటీలో కాంట్రాక్టు ఉద్యోగులను పూర్తిగా తగ్గించి పర్మనెంట్ పోలీసుల చేతుల్లోకి వెళ్లాలి. అందుకోసం, పోలీసుల నియామకాలు యుద్ధ ప్రాతిపదికన జరగాలి. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. ప్రజా వ్యతిరేక విధానాలను తొలగించి, ప్రజానుకూల విధానాలు రావాలి. అలానే, ప్రజల్లో సామాజిక, సాంస్కృతిక చైతన్యం పెరగాలి. మహిళల పట్ల చులకన భావం, మహిళలని అవమానించే భాష వాడకం తగ్గాలి. అవతలి మహిళను గౌరవించే సంస్కృతి పెరగాలి. అందుకు నిరంతరంగా సాంస్కృతిక రంగంలో మార్పు జరగాలి. అలానే, మన సినిమాల్లో హీరోల ప్రవర్తన హీరోయిన్ పట్ల అత్యంత చులకన భావంతో ఉంటుంది. వాడే భాష కూడా అలాగే ఉంటుంది. దాన్నే బాగా ప్యాక్ చేసి ఒప్పించే తప్పుడు విలువలు అత్యంత ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇలాంటి సినిమాలు చూడకుండా నిరసన తెలియజేయడం కూడా రావాలి. ఇలా సామాజిక, సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి. అప్పుడే వుయ్ వాంట్ జస్టిస్ ఉద్యమానికి న్యాయం జరుగుతుంది.

# వరదల్లో పార్టీల సమిష్టి బాధ్యత ఏది!



తెలుగు రాష్ట్రాల్లో నింగి నేల ఏకం చేసేలా కురిసిన కుండపోత వర్షం ప్రజలను బయట అడుగుపెట్టనివ్వలేదు. తినడానికి తిండి లేదు, తాగడానికి మంచినీళ్లు లేవు. ఈవరదలతో రోడ్లు, వంతెనలు, చెరువులు, ఆరుగాలం శ్రమించిన పంటలు, ఆస్తి నష్టంతో జనజీవనం ఛిద్రమైపోయింది. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థల సంబంధాలు తెగిపోయాయి. జలప్రళయ బీభత్సంతో రెండు రాష్ట్రాల్లోని వరద ప్రాంతాల బాధిత జనం కట్టుబట్టలతో బిక్కుబిక్కు మంటూ ప్రాణభయంతో రక్షణ శిబిరాలకు తరలారు. ఆ ప్రజల కష్టాలు, పాట్లు మాటలకందనంత హృదయ విషాదకరంగా ఉన్నాయి. ఈ విలయతాండవం మూలంగా రెక్కాడితే డొక్కాడని పేదలు, చిన్న, సన్న కారు, మధ్యతరగతి వారు, ప్రధానంగా అన్నదాతలకు పంట నష్టం, ప్రాణనష్టం, ఆస్తుల విధ్వంసం జరగడంతో బోరున విలపిస్తున్నారు. ఇలా మరెందరినో దారుణంగా కోలుకోని దెబ్బతీసింది. బాధితులను ఆదుకోవడంలో రెండు రాష్ట్రాల సర్కారీ యంత్రాంగం నిద్రాహారాలు మాని చెమటోడ్చి పని చేస్తోంది. అంతవరకు బాధితులకు బాసటగా నిలవడం జాతి సమిష్టి బాధ్యత. కానీ స్వార్థశక్తులు శవాల మీద పేలాలేరుకునే దౌర్భాగ్య రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఒకరిపై ఒకరు అనుచిత విమర్శలు, వెటకారాలు, అవహేళన కౌగిలిలో మానవ త్వం నలిగిపోతోంది. నాడు గల్లీ గల్లీ తిరిగి ఓట్ల కోసం భిక్షాటన చేసిన పార్టీలు, నాయకులు ప్రజలు కష్టకాలంలో ఉన్నవేళ వరద బాధి తుల వైపు కన్నెత్తి చూడని తీరు అమానుషం. జాతి మొత్తంగా వరద బాధితులకు తోడ్పడాల్సిన సందర్భంలో రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలకు పాల్పడడం దారుణం. పొలిటికల్ మైలేజీ ఎన్నికల వేళ చేయాలి. ఈ విషా ద కాలంలో బాసటగా నిలవాలి. ప్రభు త్వాలు ప్రతిపక్షాలను కలుపుకొని పోవాలి. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహకరించాలి. పాలకుల లోటుపాట్లను సద్విమర్శ చేయాలి. విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకోరాదు. పట్టణాలు, నగరాల్లోని చెరువులు, కుంటలు, నాలాలు, వరద నీరు నిల్వ ఉండే జల వనరులను దురాక్రమణ చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారు, వారికి సహకరించిన గత పాలకుల మూలంగానే ఈ విపత్కర పరిస్థితి దాపురించింది. దీంతో వరద నీరు వెళ్లే దారి లేక నగరాలు, పట్టణాలు, జన ఆవాసాల్లోకి చేరి విధ్వంసం సృష్టించింది. పాలకులు బాధితులను ఆదుకుంటున్నారు.. వరద బాధితులకు సాయం అందించేందుకు కేంద్రం, పాలక, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలన్నీ సమిష్టి బాధ్యతతో మానవత్వం చాటాలి.

ఈ ఆపత్కాలంలో స్పందించి ఒక్కరోజు వేతనాన్ని మానవత్వంతో సాయంగా ప్రకటించిన ప్రభుత్వ యంత్రాంగం, సినిమా ప్రముఖులు, కొందరు నాయకులు, శక్తి మేరకు సహాయం చేస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు. కానీ రాజకీయ పార్టీలను, నాయకులను, దురాక్రమణ దారులను ఈ విపత్తు కదిలించలేదు. రాజకీయ పార్టీలు, నాయకు లు సేవ పేరుతో అధికారంలోకి వచ్చిన వారు, ఆకాశాహర్మ్యాల్లో విలాసవంతంగా జీవిస్తున్న వారిలో సామాజిక బాధ్యత, స్పృహ కానరావడం లేదు. ఆ సంపద ఎవరిది? ఈ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ధనం కాదా!. మీరు ఎవరూ సాయం చేయరా? స్వాతంత్ర్యానంతర పాలనలో అవినీతి పెరిగిపోయి, ఆర్థిక అసమానతల అగాధం పూడ్చలేని స్థాయికి వెళుతుంది. పాలనా వ్యవస్థ కుళ్లిపోతుంది. అలాంటి పరిణామాల మూలంగానే ఆ మధ్య శ్రీలంకలో, మొన్న బంగ్లా దేశ్‌లో తిరుగుబాటు పరిస్థితులు చూశాం. పాలకులారా మారండి జాతి సంపదను సమంగా పంచండి..

ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు పెట్టుకొని సేవపేరుతో, వంతుల వారీగా ఇన్నాళ్లు అధికారం చెలాయించింది ఎవరిని ఉద్ధరించడానికి, మీ ఆస్తులు పెంచుకోవడానికి తప్ప!. పార్టీలు, నాయకులు ఎన్నికల ముం దు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో చేసిన కోట్ల రూపాయల చందాల దందా మరిచారా? ఇం దులో అన్ని పార్టీలు ఉన్నాయి. రెండు కమ్యూ నిస్టు పార్టీలు తప్ప. ఏఒక్క పార్టీ కానీ, ప్రధాన నాయకులు గాని అన్నమో రామ చంద్రా అని తల్లడిల్లిస్తున్న బాధిత ప్రజల కోసం సాయం చేయరా? ఈ ఆపద కన్నా పెద్ద విపత్తు ఏముంది? ఓట్ల నాడు ఇల్లు ఇల్లు తిరిగి కడుపులో తలపెట్టి, పొర్లు దం డాలు పెట్టి ఓట్లు వేయించుకున్న విషయం మరిచారా? నేడు ప్రజలు కష్టాల్లో ఉంటే తక్షణమే స్పందించి ఆదుకోవాల్సిన వేళ మీన మేషాలు లెక్కిస్తూ, నివేదికలు రావాలంటూ పరామర్శలు, ప్రవచనాలు వల్లిస్తూ కాలయాపన చేస్తున్నారు. ఇందులో అన్ని పార్టీలు బాధ్యులే, బాధితుల పక్షాన నిలబడాల్సిన చిత్తశుద్ధి ఏ ఒక్కరికి లేదు. స్వార్థంతో ఓటు బ్యాంకు, బురద రాజకీయాలు మానండి.. మానవత్వం చాటండి. తాత్కాలిక సాయం కాకుండా బాధితులు నిలదొక్కుకునేలా అం దించాలి. దురాక్రమణ దారుల నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏర్పరచిన ప్రత్యేక హైడ్రాను రెండు రాష్ట్రాల తో పాటు జిల్లా కేంద్రాలకు విస్తరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఇన్నాళ్ల తిలా పాపం తలా పిడికెడు నుంచి విముక్తి కోసమైనా పార్టీలు, నాయకులు మద్దతు ఇచ్చి ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా చూడడమే తక్షణ కర్తవ్యం. అలా కాని పక్షంలో ఆపత్కాలంలో తల్లడిల్లుతున్న ప్రజల ఓపిక శృతిమించితే తట్టుకోలేరు..

# బంగ్లాగణేష్ నవరాత్రి ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం





**విగ్రహదాత: డాక్టర్ ప్రగడ శ్రీనివాసరావు-లక్ష్మి**

**అన్నదాత: భీనమోని లింగమ్మ -వెంకటయ్య**

**అన్నదానానికి సుమారు 1000 మంది హాజరు**

**ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహణ**

**చింతపల్లి, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండల కేంద్రంలో ఇన్స్పెక్షన్ బంగ్లా (రహదారి బంగళా) వద్ద ఏర్పాటుచేసిన బంగ్లా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు. ప్రతిరోజు అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు జరగడం విశేషం. గత 37 ఏళ్ళుగా ప్రతి సంవత్సరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం విగ్రహ దాత డాక్టర్ ప్రగడ శ్రీనివాసరావు- లక్ష్మి విగ్నేశ్వరుడి ప్రతిమను ఇప్పించడం జరిగింది. అదేవిధంగా అన్నదాత భీనమోని లింగమ్మ- వెంకటయ్య వారి కుమారుడు గణేష్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సమయంలో గణనాధునికి వినాయక నవగ్రహ పూజ, జలాభిషేకం, సింధూరపూజ, పంచామృతాభిషేకాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాద వితరణ, మహా అన్నదానం నిర్వహించడం జరిగింది. పాడి పంటలు పండి, పిల్ల జిల్లా, గొడ్డు గోదా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ బొజ్జ గణపయ్యను ప్రతి ఒక్కరు వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవిందు యాదగిరి, కడారి సతీష్, కడారి రవికాంత్, బొడ్డు మహేష్, ఉప్పల యాదయ్య, వందనపు ఆంజనేయులు, దాచేపల్లి మధు, వనం మధు, బోడ వెంకటయ్య, మోర వెంకటరమణ,కుకుడపు రామకృష్ణ, కుక్కుడకు సదానందం, చెనమోని ఎల్లేష్, పసుపుల జగన్, ప్రవీణ్,సోమరాజు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే చేసి ఓటరు జాబితా పక్కగా రూపొందించాలి





**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక**

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ శశాంక సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 18 తేదీ వరకు ప్రీ రివిజన్ ఆక్టివిటీస్ నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి అక్టోబర్ 29న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. దానిని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఎస్ఎస్ఆర్ - 2025లో భాగంగా బీ.ఎల్.ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబ సభ్యుల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. జనవరి 6న తుది ఓటరు జాబితాను పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరం ఉన్న చోట పోలింగ్ కేంద్రాలను విభజించడం, కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాంటి పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తే, వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలన్నీ పోలింగ్ బూత్ ల వారీగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించడం, ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలన చేస్తామని, డూప్లికేషన్ లు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నాగార్జున, కాంగ్రెస్ నుండి గొరిగే హరికృష్ణ, నెట్టు ధనుంజయ, బిఆర్ఎస్ నుండి జగదీష్, ఎమ్ఐఎమ్ నుండి మహ్మద్ తాహెర్, సిపిఎం నుండి పగడాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా కార్యదర్శిగా

# కుంభం శ్రీనివాస్ రెడ్డి నియామకం





**నియామక పత్రం అందించిన బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చినమోని రాములు**

**కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నియామకంతో మరింత బాధ్యత పెరిగింది కుంభం శ్రీనివాస్ రెడ్డి.**

**చింతపల్లి, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** కుంభం శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి పేరు దాదాపుగా నియోజకవర్గం,ఆయా మండలాల్లో తెలియని వారు ఉండరు. సమాజ సేవలో స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన శైలిలో బిజెపి పార్టీలో పని చేస్తూ అంచలంచెలుగా తను బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎదుగుతూ అందరికీ సుపరిచితుడు అయ్యాడు. 1999 సంవత్సరంలో సంఘానికి (ఆర్ఎస్ఎస్) కు ఆకర్షితులై సంఘశాఖలకు వెళుతూ పలు కార్యక్రమాలలో పాల్గొంటూ తన ప్రస్థానం మొదలుపెట్టారు శ్రీనివాస్ రెడ్డి. కొంతకాలం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో విధులు నిర్వహిస్తూనే చింతపల్లి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా, మండల కోశాధికారిగా, మండల అధికార ప్రతినిధిగా అదేవిధంగా ఉద్యమ కాలంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని పలు స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా సేవలందించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం పనిచేస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ బిజెపి పార్టీ అభివృద్దే ధ్యేయంగా తను సేవలందించారు. ఇలా అంచలంచలుగా ఎదుగుతూ భారతీయ జనతా పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తున్న కుంభం శ్రీనివాస్ రెడ్డికి బిజెపి అధిష్టానం ఆయన సేవలను గుర్తించి భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్ చేతుల మీదుగా నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయంలో శ్రీనివాసరెడ్డికి నియామక పత్రం అందించారు. నియామక పత్రం అందుకున్న శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా ఎన్నికైనందున పార్టీలో నాకు మరింత బాధ్యత పెరిగిందని, మనసా, వాచా, కర్మణా బిజెపి పార్టీకి ఎటువంటి తలపంపులు తేకుండా నిబద్ధతతో పనిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా నా నియామకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ వివిధ బాధ్యతల్లో కొనసాగుతున్న పెద్దలకు, నాతోటి మిత్రులకు, శ్రేయోభిలాషులకు దేవరకొండ నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** బుధవారం ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం లోని మంథన్ గౌరెల్లి, కొత్తపల్లి, మేడి పల్లి, ధర్మన్న గూడ గ్రామాలకు సంబందించిన పలువురి లబ్ది దారులకు గాను సుమారు 2 లక్షల 38 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నియోజక వర్గానికి చెందిన జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## గురుకుల విద్యాపీట్ లో మండల్ లెవెల్ టోర్నమెంట్





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గురుకుల విద్యాపీట్ ఆవరణలో (ఎస్ జి ఎఫ్) ఇబ్రహీంపట్నం మండల్ లెవెల్ వాలీబాల్, కొక్కో, కబడ్డీ, టోర్నమెంట్,సెలక్షన్స్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మానసిక ఉల్లాసం కోసం వాలీబాల్, కబడ్డీ,రన్నింగ్,గేమ్స్ ద్వారా విద్యార్థులు దృఢంగా మారడంతో పాటు ఆలోచన ధోరణి కూడా మారుతుందని తెలియజేశారు. గురుకుల విద్యాపీఠ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి (పిడి), చెన్నకేశవ రెడ్డి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ, సుశీల జోనల్ ఎస్సీ, విజయేందర్ పిడి, రాజశేఖర్ పి ఈ టి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకమర్రి గణేషుడి మండపంవద్ద మహా అన్నదాన కార్యక్రమం





**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్** కొండమల్లేపల్లి మండలం చిలకమర్రి చౌరస్తాలో కొలువై ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో గల వినాయకుడికి నవరాత్రి ఉత్సవాలలో ఐదవ రోజు పురస్కరించుకుని దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## రోడ్డుకు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి గ్రామం వద్ద ఈమధ్య కాలంలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సందర్భంగా ఆగ్రామ మాజీ సర్పంచి గడ్డం శ్రీరాములు,గ్రామ ప్రజలు ముందుకురాగా విషయాన్ని ఆలకించిన కొండమల్లేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో రోడ్ కు ఇరువైపులా పుట్టంగండి రోడ్డు వైపు, శివ గణేష్ కాటన్ మిల్లు, గ్రామపంచాయతీ వద్ద స్పీడు బ్రేకర్లు రోడ్లకు ఇరువైపులా బుధవారం వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ చేతుల మీదుగా బిజెపి సభ్యత్వం తీసుకుంటున్న గిరిజన మోర్చా నాయకులు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్** బుధవారం నాడు నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో సభ్యత్వ నమోదుకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చేత సభ్యత్వం తీసుకుంటున్న గిరిజన మొర్చ నాయకులు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, జిల్లా ఆధ్యక్షులు ఇస్లవత్ బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు రామావత్ అంజి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి నాయక్ గారు బిజెపి ఎస్టీ మోర్చా నాయకులు పాల్గొనడం జరిగింది.

### బీసీ కాలనీ గణేశుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన

# గోవిందు నారాయణ- భరతమ్మ కుటుంబ సభ్యులు



**చింతపల్లి, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీసీ కాలనీకి చెందిన గోవిందు. నారాయణ -భారతమ్మ, కొడుకులు కోడళ్ళు యాదగిరి- రాధిక, రఘు స్నేహ, ఆధ్వర్యంలో బీసీ కాలనీ గణేషుడికి వేదమంత్రాల సాక్షిగా శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గణపయ్యకు ఇష్టమైన ఉండ్రాళ్ళు, పులిహోర, పరమాన్నం తదితర పిండి వంటలు నవివేదన చేసారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ,అయ్యప్ప గురు స్వామి గోవిందు. యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలన్నారు. సస్యశ్యామలమై పాడిపంటలు పండి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో,ఈతిబాధలుదరిచేరకుండా సుఖ సంతోషాలతో మానవాళి జీవించాలని విగ్నేశ్వరుని మనసారా కోరుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నవరాత్రులు జరుపుకొని నిమజ్జన కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన సూచించారు.

# 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర అనుమతులపట్ల హర్షం

**ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైంది**

**మెడికల్ కాలేజీల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించాలి**

**మౌలిక వసతులు, బోధన సిబ్బంది కొరత లేకుండా చూడాలి**

**విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని విజ్ఞప్తి**



**హైదరాబాద్ :** కేసీఆర్ మంజూరు చేసిన మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించడం సంతోషించదగ్గ విషయమని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ సహా గత నెలలో మెడికల్ కాలేజీల అనుమతి పొందిన ములుగు, నర్సంపేట, గద్వాల్, నారాయణపేట్ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తాజా అనుమతులతో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైందని హర్షం వ్యక్తం చేశారు.ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని.. దేశంలోనే రికార్డు నెలకొల్పిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఏడాదికి సంబంధించి మొత్తం 8 మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం గత కేసీఆర్ ప్రభుత్వం నిధులు, భూ కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 8 కాలేజీలకు గాను కేవలం నాలుగు మెడికల్ కాలేజీలకు మాత్రమే గత నెల ఎన్ఎంసీ నుంచి అనుమతులు లభించాయని చెప్పారు.నిబంధనల ప్రకారం మౌలిక వసతుల ఏర్పాటు, బోధనా సిబ్బంది నియామకంలో ప్రభుత్వం విఫలమైందని ఎన్ఎంసీ అనుమతులు నిరాకరించిందని హరీశ్‌రావు తెలిపారు. జరిగిన తప్పును ఆలస్యంగా గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్ఎంసీ నిబంధనల మేరకు అన్ని మౌలిక వసతులు, బోధన సిబ్బందిని సమకూర్చుకుంటామని అనుమతి కోరుతూ కేంద్రానికి అప్పీల్ చేసిందన్నారు. దీన్ని పరిశీలించిన కేంద్రం అప్పీల్ అంగీకరించి, 4 మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని ఎన్ఎంసీకి మార్గనిర్దేశం చేసిందని తెలిపారు. దీంతో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, మొత్తం నాలుగు కాలేజీల్లో 200 సీట్లు ఈ అకడమిక్ ఇయర్ కు అందుబాటులోకి రానున్నాయన్నారు. కొత్త సీట్లతో కలుపుకొని తెలంగాణలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనే మొత్తం సీట్ల సంఖ్య 4,090 కు చేరుకుందన్నారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం 850 ప్రభుత్వ మెడికల్ సీట్లు మాత్రమే ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 4,090 సీట్లకు చేరిందని హరీశ్‌రావు తెలిపారు. అంటే తొమ్మిదేళ్ల కాలంలో 5 రెట్లు పెంచిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి ఏటా పదివేల మందికి పైగా డాక్టర్లను తయారుచేసే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందని చెప్పారు. ఓ:బా సీట్లలో లక్ష జనాభాకు 22 సీట్లతో దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. సమైక్య రాష్ట్రంలో వైద్యం, వైద్య విద్యలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తద్వారా పేద ప్రజల చెంతకే సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని చేరువ చేయడంతో పాటు, తెలంగాణ బిడ్డలు వైద్య విద్య చదివే అవకాశాలను గణనీయంగా పెంచారన్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే, తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్కటి కూడా ఇవ్వలేదని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర సొంత నిధులతోనే కొత్తగా మొత్తం 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. అందుకు అనుగుణంగా వేగవంతమైన చర్యలు తీసుకున్నారని చెప్పారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు 70 ఏండ్లలో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు జరిగితే, స్వరాష్ట్రంలో 9 ఏండ్లలో 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఇది కేసీఆర్ ఘనత, బీఆర్ఎస్ ప్రభుత్వం ఘనత అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మకమైన పురోగతి అని అన్నారు. అరవై ఏళ్లలో సాధ్యం కాని అద్భుతాలను దశాబ్ద కాలంలోనే ఆవిష్కరించిందని పేర్కొన్నారు.తెలంగాణ పిల్లలు వైద్య విద్య కోసమని లక్షలు ఖర్చు చేసి.. చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని హరీశ్‌రావు తెలిపారు. విద్యార్థులు మాతృ భూమికి, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ అవస్థలు పడాల్సిన అవసరం లేదన్నారు. ‘ ఒకవైపు ఎంబీబీఎస్ చదవాలనే ఆశ, మరోవైపు అర్థం కాని భాష, దేశం కాని దేశంలో గోస. ఇదంతా ఒకనాడు. కొత్తగా వచ్చిన మెడికల్ కాలేజీలు, లోకల్ రిజర్వేషన్ వల్ల డాక్టర్ చదువాలనుకునే తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు పెరిగాయి.’ అని హరీశ్‌రావు అన్నారు. వైట్ రెవల్యూషన్, గ్రీన్ రెవల్యూషన్, పింక్ రెవల్యూషన్, బ్లూ రెవల్యూషన్లకు తెలంగాణ నిలయంగా మారిందన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటుతో వైట్ కోట్ రెవల్యూషన్ కు నాంది పలికిందని తెలిపారు.ఇక్కడ ఎంబీబీఎస్ చదివిన వారు రాష్ట్ర ప్రజలకే కాదు.. వివిధ దేశాల్లో వారు సేవలందించబోతున్నారని హరీశ్‌రావు తెలిపారు. తద్వారా తెలంగాణ ఖ్యాతిని దశదిశలా వ్యాపింప జేయబోతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ వైద్య విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా, వైద్య విద్య హబ్‌గా ఎదిగిందని చెప్పేందుకు గర్వ పడుతున్నానని పేర్కొన్నారు.పెరిగిన మెడికల్ సీట్లను రాష్ట్ర విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ కావాలనే కలను సహకారం చేసుకోవాలని కోరారు. మెడికల్ కాలేజీల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించాలని, మౌలిక వసతులు, బోధన సిబ్బంది కొరత లేకుండా చూస్తూ ప్రతి ఏటా ఎన్ఎంసీ అనుమతులు (రెన్యువల్) కొనసాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తద్వారా వైద్య విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ సమావేశానికి సింగరేణి జీఎం డుమ్మా

**సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరైన జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**మున్సిపల్ ఆస్థులు ఇనుప కంచె (ఐరన్ మెష్) ఏర్పాటు చేయాలి**

**మున్సిపల్ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు అధ్వాన్నం ...**

**మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం... ఎం ఎల్ ఏ గండ్ర**




**జయశంకర్ భూపాలపల్లి :** కలెక్టర్, శాసనసభ్యుడు చెప్పినా పనులు చేయకపోతే మున్సిపల్ కమిషనర్ ఎందుకు ఉన్నట్లు అని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మున్సిపల్. కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మున్సిపల్. కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి సిగ్గెం వెంకటరాణి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించాలని, కార్మికుల నివాస గృహాలకు నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని, సింగరేణి సంస్థ గనులు ఏర్పాటులో ప్రజాభిప్రాయ సేకరణలో ఆ ప్రాంత అభివృద్ధి భాధ్యత మేము తీసుకుంటామని చెప్పారని, ఇపుడు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇచ్చిన మాటలు నీటి మూటలు అయ్యాయని, అభివృద్ధిని విస్మరించారని అన్నారు. సింగరేణి పరిధిలో నున్న వార్డుల్లో వ్యర్థాలు తొలగించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జి.ఎం సర్వసభ్య సమావేశానికి ఎందుకు రాలేదని, వాళ్లు రాని సమావేశం నిర్వహించడం దండగేనని, మున్సిపల్, సింగరేణి ఒకరి మీద ఒకరు పెట్టుకుని నాలుగున్నర సంవత్సరాలు నుండి వ్యర్థాలు తీసిన పాపాన లేదని, నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ ఆస్థులు పరిరక్షణకు ఐరన్ ఫెన్సింగ్ వేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధముగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువు శికాల్లో అనుమతి ఇచ్చారు..... ప్రభుత్వ భూములు పరిరక్షించకపోతే మనం ఉండి దేనికి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మీకు లేదా అంటూ కమిషనర్ ను ప్రశ్నించారు. కుక్కలు, కోతులు బెడద తీర్చేందుకు గతంలో కౌన్సిల్ ఆమోదం తెలిపినా ఎందుకు పట్టించుకోవడం లేదని, చెట్లు పెంచాల్సిన బాధ్యత చేపట్టాలని ఆదేశించారు. స్వచ్ఛ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయాలని, ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు, అదేం బ్రహ్మ విద్య కాదుకదా ఏదేని ప్రమాదం జరిగితే ఎం చేస్తారని, నీ సొంత వాహనం అయితే ఇలానే చేస్తారా అంటూ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తున్నా ఎందుకు చేయడం లేదు. ప్రతి సమావేశంలో ఈ అంశాలనే చర్చిస్తున్నాము కదా ఇబ్బంది ఉంటే కలెక్టర్ లేదా నా దృష్టి కి తేవాలి కదా ఎన్నాళ్లు పెండింగ్ పెడతారని అన్నారు. అదేం అంటే ప్రతిదానికి సిబ్బంది కొరత అంటారు... సిబ్బంది కొరత ఉందని ఎపుడైనా నాకు చెప్పారా... మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి సిబ్బంది నియామకం చేపడతానని అన్నారు. డివైడర్లలో చెట్లు నరికించావ్ తిరిగి చెట్లు పెట్టవా మరి చెట్లు నేను పెట్టుకుంటాను ... ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి ఆదాయం రావాలి.. ప్రభుత్వ ఆస్థులు పరిరక్షణకు ఫెన్సింగ్ చేయాలి అన్నారు. హోర్డింగ్స్ ఏర్పాటుకు అనుమతులు జారీ చేయాలని, రహదారులపై పశువులు సంచరించకుండా నియంత్రణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ఆబ్కారీ శాఖ నుండి కానిస్టేబుల్ వస్తారా... మీ అధికారి ఎందుకు రాలేదని, ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు చేపట్టాలని సిండికేట్ బంద్ కావాలని ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టాలని పోలీస్, ఆబ్కారీ అధికారులకు సూచించారు. పరిమితికి మించి లోడుతో వెళ్తున్న ఇసుక లారిపై చర్యలు తీసుకోవాలి, కమిషనర్ కు సర్వాధికారాలున్నాయి ఉపయోగించండి.. ఆదాయం పెంచండని ఆదేశించారు. రహదారుల ప్రమాదాల్లో మరణించిన నివేదికలు ఆధారంగా సరిహద్దులో వేయింగ్ మిషన్ ఏర్పాటు చేయుటకు సభ ఏకగ్రీవంగా ఆమోదించారు. భూపాలపల్లిలో ప్రతి వారం పశువుల సంత నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సంత ఏర్పాటు ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందని, సంత ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. జంతువధ శాలను వినియోగంలోకి తేవాలని, వధ చేసే జంతువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పశు సంవర్ధక శాఖ అధికారులు తనిఖీలు చేయాలని అన్నారు. డా బిఆర్.అంబేద్కర్, రాజీవ్ గాంధీ,.ప్రొఫెసర్ జయశంకర్ అలాగే మంజూర్ నగర్ లో కూడళ్ళు ఏర్పాటు చేయుటకు అంచనాలు, అదేవిధంగా టెండర్లు పిలవాలని సూచించారు. రాజ్యాంగం 73, 74 సవరణల ప్రకారం మున్సిపాలిటీలకు సర్వాధికారాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆదాయం సమకూర్చుకునే విధంగా అవకాశం కల్పించిందని, మన ఆదాయం ఇతరులు దోచుకునే పరిస్థితి ఉందని మనమే ఆదాయం పెంచుకోవడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కోనో కార్పస్ మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు పెంచాలన్నారు. అన్ని వార్డుల్లో స్వచ్ఛ వాహనాలు ద్వారా ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ జరగాలని అన్నారు. స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయుటకు సింగరేణి సంస్థ ద్వారా చర్యలు తీసుకోవాలని చెప్పినా ఎందుకు పట్టించుకోకుండా అలసత్వంగా ఉన్నారని, తక్షణమే స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు సింగరేణి సంస్థకు లెటర్ వ్రాయాలని తెలిపారు. ఏదేని ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తేవాలని అన్నారు. దేవాలయాల వద్ద మాంసాహార, మద్యం దుకాణాలు తొగించాలని అన్నారు. అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పారిశుద్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలని అన్నారు. ఇండ్ల మీద నుండి వెళ్లిన 12 కెవి విద్యుత్తు లైన్ మార్చుటకు చర్యలు చేపట్టాలని, కలెక్టర్ కార్యాలయం ముందు పాత్రికేయులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు విద్యుత్

కనె క్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు భవిష్యత్ ను దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఇక్కడ పని చేయడం ఇష్టం లేకపోతే..మీకు ఇష్టం ఉన్న చోటుకు వెళ్ళండి నాకేం.అబ్యంతరం లేదు వేరే అధికారులు వస్తారు అని అన్నారు. కమిషనర్ పర్యవేక్షణ చేయండి... అలసత్వం వీడండి. మురుగునీరు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రం చేయండి... సింగరేణి వినకపోతే చర్యలు తీసుకోండి.. ఉపేక్షించేది లేదని శాసన సభ్యులు స్పష్టం చేశారు ఈ సర్వసభ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభ కథనానికి స్పందన





శాసనసభ

చింతపల్లి చౌరస్తాలో వెలగని ఆకాశ దీపాలు

**చింతపల్లి, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** మంగళవారం “చింతపల్లి చౌరస్తాలో వెలగని ఆకాశ దీపాలు” అనే కథనానికి గ్రామపంచాయతీ అధికారులు స్పందించి, గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ తో రిపేరు చేయించి ఆకాశదీపాలను బుధవారం పునరుద్దరించారు. ఇక రెండు లైట్లు వేయవలసి ఉందని, త్వరలో వేయిస్తామని తెలపడం జరిగింది. రాత్రి వేళల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున కథనానికి స్పందించి హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవేపై ఉన్న హైమాస్ట్ లైట్లను పునరుద్ధరించినందుకు చిరు వ్యాపారులు, గ్రామ ప్రజలు, వాహనదారులు, వ్యాపారస్తులు సంబంధిత అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదిభట్ల మున్సిపాలిటీలో రైతులు, వ్యవసాయ అధికారులతో మున్సి పాలిటి చైర్మన్ మర్రి సమావేశం





**ఆదిభట్ల, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ నిరంజన్ రెడ్డి అధ్యర్యంలో మున్సిపల్ పరిధిలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారుల తో కలసి రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ కాని వారు, రేషన్ కార్డు లేనివారన్నారో ఆరైతులు కొంగరకలాన్ 60,ఆదిభట్ల 58 మంది రైతులను గుర్తించివారి కుటుంబ వివరాలను తీసుకొనికుటుంబ ఫోటోని వ్యవసాయ శాఖ యాప్ లో అప్లోడ్ చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం 100% రుణమాఫీ చేయాలని ఆలోచనతో ఉందని మర్రి నిజంగా రెడ్డి అన్నారు. రేషన్ కార్డు లేని రైతుల వివరాలను నమోదు అప్లోడ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి విద్యాదరి, ఏఈఓ శ్రవణ్, వ్యవసాయ స్పెషల్ ఆఫీసర్ చాణిక్య, తదితరులు పాల్గొన్నారు.

## బండలేమూర్ -పొర్లగడ్డ తండా రహదారి పునరుద్ధరణకు కదిలిన అధికారులు

**వర్షాలకు దెబ్బతిన్న బండలేమూర్- పొర్లగడ్డ తండా రోడ్డును రిపేరు చేయాలి అనే కథనానికి స్పందన**

**అధికారులు స్పందించి రోడ్డును పరిశీలించి రోడ్డును పునరుద్ధరిస్తామని గ్రామస్తులకు హామీ**



**మంచాల, సెప్టెంబర్ 11 శాసనసభ న్యూస్ ప్రతినిధి** బండలేమూర్ నుండి పోర్లగడ్డ తండా కు పోయే రోడ్డును పరిశీలిస్తున్న అబ్బాస్ సార్ గ, ఏఇ , మాజీసర్పంచ్ మంగ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యాల ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ సంతోష సత్యం, యూత్ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు శివ యాదవ్, కాంట్రాక్టర్ వెంకటరెడ్డి కలిసి రోడ్డును బుధవారం నాడు పరిశీలించడం జరిగింది. గత రెండు రోజుల నుంచి బస్సు రాకపోవడంతో రోడ్డును పరిశీలించిన డీలర్ వెంకట్ రెడ్డి సహకారంతో పనులను ప్రారంభించి వేగవంతం చేయడం జరిగింది. ఈ రోడ్డు సమస్యను ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఆయన సానుకూలంగా స్పందించి మంత్రి సీతక్క దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా ఈ రోడ్డును అతి త్వరలో ఐదుఆరు నెలలోనే ప్రారంభిస్తామని అబ్బాస్ చెప్పడం జరిగింది. మా గ్రామానికి వచ్చి రోడ్డును పరిశీలించినందుకు అధికారులకు బండాలేమూర్ గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలపడం జరిగింది. అలాగే ఆగిపోయిన బస్సు మళ్లీ యధావిధిగా ప్రారంభం అవుతుందని గ్రామస్తులు చెప్పడంతో ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

## హిందూ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రపంచానికి గణేశుడు ప్రధమ పూజ్యుడు

**సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి**

**హైదరాబాద్ :** కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ కాలనీ యందు కాలనీలో ఎక్స్ ఫ్లోజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపము వద్ద సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బిజినెస్

## ప్రపంచంలో మొదటి ట్రిలియనీర్ ఎవరు అవుతారు?



ఎన్నో పరిశ్రమలకు యజమాని అయిన ఎలోన్ మస్క్ ఇప్పుడున్నట్టుగా సంపదను కూడగడుతూనే ఉంటే.. ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించే రోజు ఎంతో దూరంలో లేదు. ఇన్ఫార్మా కనెక్ట్ అకాడెమీ ట్రిలియనీర్ గురించి వెల్లడించింది. ఎలోన్ మస్క్ 2027 నాటికి ట్రిలియనీర్ కావచ్చని తెలిపింది. భారతదేశానికి చెందిన గౌతమ్ అదానీ ప్రపంచంలోనే రెండవ ట్రిలియనీర్ కావచ్చు. 2028 నాటికి అతను ఆ మైలురాయిని చేరుకునే అవకాశం ఉంది. అది కూడా వారి సంపద ప్రస్తుత రేటులోనే కొనసాగితే ఇది జరగవచ్చు. జెన్సన్ హువాంగ్, బెర్నార్డ్ ఆర్నాల్ట్, సెర్గీ బ్రిన్, జెఫ్ బెజోస్ మొదలైనవారు కూడా ట్రిలియనీర్లుగా అయ్యే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారు. బిలియనీర్‌గా పరిగణించాలాంటే కనీసం ఒక బిలియన్ డాలర్లు (100 కోట్లు), అంటే 8,500 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కలిగి ఉండాలి. ట్రిలియనీర్ అంటే లక్ష కోట్ల డాలర్ల సంపన్నుడు. అంటే దాదాపు 85 లక్షల కోట్ల రూపాయల విలువైన సంపద ఉన్నవారిని ట్రిలియనీర్లు అంటారు.బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. ప్రస్తుతం ఎలోన్ మస్క్ విలువ 251 బిలియన్ డాలర్లు. అతని వార్షిక సగటు రేటు 110 శాతం పెరుగుతోంది. సంపద అదే వేగంతో పెరిగితే 2027 నాటికి ఆయన సంపద 1,000 బిలియన్ డాలర్లు లేదా ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చు. అతను తన సంపదను వేగంగా పెంచుకుంటూ ఉంటే, అతను ఒకటి లేదా రెండు సంవత్సరాలలో ట్రిలియనీర్ అయినా ఆశ్చర్యం లేదు.గౌతమ్ అదానీ షేర్ సంపద ప్రస్తుతం 100 బిలియన్ డాలర్లు కూడా లేదు. సంపదలో 13వ స్థానంలో ఉన్నారు. ఇంకా అతని సంపద 123 శాతం చొప్పున పెరుగుతోంది. ఇది ఇలాగే పెరిగితే 2028 నాటికి ట్రిలియనీర్ అవుతారు. ఎలోన్ మస్క్ తర్వాత అదానీ ఉండవచ్చు. భారతదేశం నంబర్ వన్ ధనవంతుడు ముఖేష్ అంబానీ సగటు వార్షిక రేటు 28.25% వృద్ధి చెందుతున్నారు. అతను ట్రిలియనీర్ల సమూహంలో 2033 వరకు కావచ్చు. 1916లో అమెరికన్ ధనవంతుడు జాన్ డి.రాక్‌ఫెల్లర్ ప్రపంచంలోనే మొదటి బిలియనీర్ అయ్యాడు. ఆ తర్వాత చాలా మంది కోటీశ్వరులు వచ్చి వెళ్లిపోయారు. ట్రిలియనీర్ మాటేలేకుండా పోయింది. ఎలాన్ మస్క్ ఆ మైలురాయిని చేరుకుంటాడో చూడాలి.


# ఆర్బీఐ బిగ్ షాక్..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండు పెద్ద బ్యాంకులకు భారీ జరిమానా విధించింది. వీటిలో మొదటిది దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రెండవది యాక్సిస్ బ్యాంక్.సెంట్రల్ బ్యాంక్ నిర్దేశించిన నిబంధనలను పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు రెండు బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య తీసుకుంది. అటువంటి పరిస్థితిలో మీకు కూడా ఈ బ్యాంకులో ఖాతా ఉంటే, ఈ వార్త మీకు చాలా ముఖ్యమైనది. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఆర్‌బీఐ పత్రికా ప్రకటన విడుదల చేసింది. రెండు బ్యాంకులపైనా రూ.2.91 కోట్ల జరిమానా విధిస్తూ మార్గదర్శకాలను పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చిన్న, పెద్ద బ్యాంకులన్నింటిపై రిజర్వ్ బ్యాంక్ కఠిన చర్యలు తీసుకుంటోంది. సెంట్రల్ బ్యాంక్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లపై మొత్తం రూ.2.91 కోట్ల జరిమానా విధించింది. బ్యాంకులు ఖాతాదారులకు అందించే సేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేసులు బహిర్గతం కావడంతో ఈ పెనాల్టీ చర్య తీసుకున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఇందులో కేవైసీ, డిపాజిట్లపై వడ్డీ రేట్లు, ఇతర అంశాలు కూడా ఉన్నాయి. ఆర్‌బీఐ విడుదల చేసిన



పత్రికా ప్రకటనను పరిశీలిస్తే, రిజర్వ్ బ్యాంక్ ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంక్‌పై అత్యధికంగా రూ.1.91 కోట్ల జరిమానా విధించింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 (బిఆర్ యాక్ట్)లోని సెక్షన్ 19 (1) (ఎ) నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానా విధించినట్లు పేర్కొంది. ఇది కాకుండా డిపాజిట్లపై వడ్డీ రేటు, కేవైసీ సహా వ్యవసాయ రుణానికి సంబంధించిన కొన్ని సూచనలను పాటించనందుకు యాక్సిస్ బ్యాంక్‌పై భారీ జరిమానా విధించబడింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌పై సెంట్రల్ బ్యాంక్ రూ.1 కోటి జరిమానా విధించింది. ఇక్కడ కూడా డిపాజిట్లు, బ్యాంకుకు సంబంధించిన రికవరీ ఏజెంట్లు, బ్యాంక్ కస్టమర్ సేవపై వడ్డీ రేటు కోసం నిర్ణయించిన మార్గదర్శకాలను అనుసరించని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌పై జరిమానా విధించే చర్య తీసుకున్నట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లపై విధించిన పెనాల్టీకి సంబంధించిన సమాచారంతో పాటు బ్యాంకు ఖాతాదారులపై ఎలాంటి ప్రభావం లేదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. చట్టబద్ధత, నియంత్రణ సమ్మతిలో లోపాల కారణంగా ఈ చర్య తీసుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది. ఇది బ్యాంకులు తమ కస్టమర్‌లతో చేసుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రభావితం చేయదు.

## ఇషా అంబానీ ఇజ్రాయెల్ కంపెనీతో పెద్ద డీల్



దేశమే కాదు ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కూతురు ఇజ్రాయెల్ కంపెనీలో దిగింది. ఈ డీల్‌లో ఇషా అంబానీ, ఇజ్రాయెల్ కంపెనీకి 50-50 శాతం వాటా ఉంది.అంటే ఈ డీల్ కింద వీరిద్దరూ జాయింట్ వెంచర్‌ని సృష్టించారు. ఇషా రిలయన్స్ రిటైల్ వ్యాపారానికి అధిపతి. గత ఆర్థిక సంవత్సరంలో వీరి ఆదాయం రూ.3 లక్షల కోట్లు దాటింది. ఇజ్రాయెల్ కంపెనీతో జాయింట్ వెంచర్ సంస్థ వ్యాపారాన్ని, ఆదాయాన్ని మరింత పెంచుతుంది. ఇషా అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ ఏ ??వ్యాపారం కోసం ఇజ్రాయెల్ కంపెనీతో జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేశారో తెలుసుకుందాం. రిలయన్స్ రిటైల్ మంగళవారం ఇజ్రాయెల్ ఆధారిత బ్రాండెడ్, ప్రైవేట్ లేబుల్ ఇన్నర్‌వేర్ తయారీ కంపెనీ డెల్టా గలీల్ ఇండస్ట్రీస్‌తో జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రిలయన్స్ రిటైల్ ఈ భాగస్వామ్యంతో దుస్తుల మార్కెట్‌లో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవచ్చని భావిస్తోంది. మహిళలు, పురుషులు, పిల్లలకు దుస్తులు తయారు చేసే డెల్టా గలీల్‌తో ఈ భాగస్వామ్యంలో ఇద్దరికీ 50:50 శాతం వాటా ఉంటుందని ఉమ్మడి ప్రకటన తెలిపింది. ఈ భాగస్వామ్యం కింద, డెల్టా గలీల్ రిలయన్స్ బ్రాండ్ కోసం ఉత్పత్తులను డిజైన్ చేసి తయారు చేస్తుంది. జాయింట్ వెంచర్ రాబోయే 18 నెలల్లో డెల్టా ఫ్యామిలీ లైఫ్‌స్టైల్ స్టోర్‌లను, పురుషుల, మహిళల ఇన్నర్‌వేర్ కోసం ఎథీనా బ్రాండ్‌ను కూడా ప్రారంభించనుంది. ఇన్నోవేషన్, ప్రొడక్ట్ ఎక్సలెన్స్‌కు పేరుగాంచిన డెల్టా గలీల్, వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్లో తమ ఉనికిని విస్తరించేందుకు ఈ వెంచర్‌ను ఉపయోగించుకోనున్నట్లు కంపెనీ తెలిపింది. రిలయన్స్ రిటైల్ మేనేజింగ్ డైరెక్టర్ వి సుబ్రమణ్యం మాట్లాడుతూ, మా రిటైల్ ప్లాట్‌ఫారమ్‌లో వినియోగదారుల కోసం ఆఫర్‌ను మెరుగుపరచడానికి మేము కలిసి సిద్ధంగా ఉన్నాము. డెల్టా గలీల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, డెల్టా గలీల్, జాయింట్ వెంచర్ డెల్టా గలీల్ లోతైన పరిశ్రమ నైపుణ్యం, సన్నిహిత దుస్తులు, యాక్టివ్‌వేర్ సామర్థ్యాలను పెంచడానికి రిలయన్స్ రిటైల్‌కు సహాయపడుతుందని చెప్పారు.


## వారాలు గడుస్తున్నా సెబీ ఛైర్‌పర్సన్ మౌనమేల

సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురీ బుచ్ పై ముప్పేట దాడి జరుగుతోంది. కాంగ్రెస్ తాజా ఆరోపణలపై షార్ట్‌సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ స్పందించింది. మాధవిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తి వారాలు గడుస్తున్నా ఆమె మౌనం వహిస్తున్నారని పేర్కొంది. ఈ మేరకు బుధవారం హిండెన్‌బర్గ్ ఎక్స్‌లో పోస్టు చేసింది. " మాధవికి 99శాతం వాటాలున్న కన్సల్టెంగ్ సంస్థ చాలా లిస్టెడ్ కంపెనీల నుంచి చెల్లింపులను స్వీకరించింది. ఈ కంపెనీలను సెబీ నియంత్రిస్తుంటుందన్న విషయం తెలిసిందే. ఆమె సెబీ పూర్తిస్థాయి సభ్యురాలిగా ఉన్న సమయంలో ఇది చోటుచేసుకొంది. ఆ కంపెనీల జాబితాలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్, పిడీలైట్ ఉన్నాయి. ప్రస్తుత ఆరోపణలు మొత్తం ఆమె భారతీయ కన్సల్టెంగ్ కంపెనీపైనే వచ్చాయి. ఇంకా సింగపుర్‌లోని సంస్థ వివరాలు వెలుగు చూడలేదు" అని పేర్కొంది.బుచ్ ప్రమోట్ చేసే సంస్థ రూ.3 కోట్ల ఆదాయం సంపాదించిందని ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరోపించింది. దీనిలో అత్యధికంగా మహీంద్రా నుంచే వచ్చినట్లు పేర్కొంది. అప్పటికే ఆమె సెబీలో పూర్తిస్థాయి సభ్యురాలిగా ఉన్నారని వెల్లడించింది. అంతేగాక.. మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ నుంచి మాధవి భర్త దావల్ రూ.4.78 కోట్ల మేర ఆదాయం పొందారని కాంగ్రెస్ తెలిపింది. "మాధవి సెబీ బోర్డులో పూర్తిస్థాయి సభ్యురాలిగా ఉన్న సమయంలోనే ఆమె భర్త ఈ ఆదాయాన్ని అందుకున్నారు" అని ఆరోపించింది. కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఈ ఆరోపణలు చేశారు. మరోవైపు మహీంద్రా మాత్రం వీటిని ఖండించింది. "ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. ఇవి తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి" అని పేర్కొంది. ఇక ఆమె భర్త ఎప్పటినుంచో తమతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించింది.

స్పోర్ట్స్

# ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి రెండు జట్లు ఔట్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఎనిమిది జట్లు నిర్ధారించబడ్డాయి. అయితే భారత జట్టు పాకిస్థాన్‌లో ఆడుతుందా లేదా అనే సందేహం ఇంకా ఉంది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. అయితే, పాకిస్థాన్‌లో ఉగ్రవాదం కారణంగా భారత జట్టు చాలా ఏళ్లుగా పాకిస్థాన్‌తో మ్యాచ్‌లు ఆడలేదు. పాకిస్థాన్‌కు కూడా వెళ్లలేదు. అయితే, ఈ ఎనిమిది జట్లలో ఆరు ప్రపంచకప్‌లు గెలిచిన జట్లు రెండు లేకపోవడం గమనార్హం. ఇలా ఎందుకు జరిగిందోనని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. ఈ జట్లు ఏవో కాదు.. వెస్టిండీస్, శ్రీలంక జట్లు. ఈ రెండు జట్లు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించలేదు. ఒకవేళ భారత జట్టు పాకిస్థాన్‌కు వెళ్లకపోయినా, టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించకపోయినా.. శ్రీలంకకు అవకాశం దక్కుతుంది. అయితే ప్రస్తుతం అనర్హులుగా ఉన్న ఈ రెండు జట్లకు ఐసీసీ నిబంధన కలిసి వచ్చే అవకాశం ఉంది. %వాణ×% ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో టాప్ 8లో స్థానం సంపాదించడం తప్పనిసరి. కానీ, ఈ రెండు జట్లు టాప్ 8లో లేవు. శ్రీలంక పాయింట్ల



పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉండగా, వెస్టిండీస్ జట్టు 2023 వన్డే ప్రపంచకప్‌నకు అర్హత సాధించలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి శ్రీలంక జట్టు తొలిసారి నిష్క్రమించింది. గత సీజన్‌లో కూడా వెస్టిండీస్ జట్టు అర్హత సాధించలేదు. అయితే, ఈ టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్ జట్టు తొలిసారి ఆడనుంది. వన్డే ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఆరో స్థానంలో నిలిచింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘనిస్థాన్‌కు చోటు దక్కింది. సౌతాఫ్రికా తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. 1998లో వెస్టిండీస్‌ను ఓడించి విజయం సాధించింది. ఆ తర్వాత 2000లో న్యూజిలాండ్, 2002లో శ్రీలంక-భారత్, 2004లో వెస్టిండీస్, 2006-2009లో ఆస్ట్రేలియా, 2013లో భారత్, 2017లో పాకిస్థాన్ టైటిల్ గెలిచాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. ఫిబ్రవరి 19న టోర్నీ ప్రారంభం కానుంది. భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు కూడా ఉన్నాయి. తొలి మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 20న జరగనుంది. కాబట్టి, మార్చి 1న ఇండియా పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది.

## దులీప్ ట్రోఫీ ఆడనున్న సర్ఫరాజ్ ఖాన్



సెప్టెంబర్ 19 నుంచి భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఇందుకోసం బీసీసీఐ జట్టును కూడా ప్రకటించింది. ఇంగ్లండ్‌పై అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ ఖాన్‌కు కూడా 16 మంది సభ్యుల జట్టులో అవకాశం కల్పించారు. నివేదిక ప్రకారం, జట్టులో ఎంపిక ఉన్నప్పటికీ, సర్ఫరాజ్ దులీప్ ట్రోఫీ రెండవ రౌండ్‌లో ఆడటం కనిపిస్తుంది. సర్ఫరాజ్ ఖాన్ కూడా రెండో రౌండ్‌లో భాగమయ్యాడు. అతను సెప్టెంబర్ 12 నుంచి 15 వరకు ఇండియా బి తరపున మ్యాచ్‌లు ఆడబోతున్నాడు. బీసీసీఐ సెప్టెంబర్ 13 నుంచి చెన్నైలో క్యాంప్‌ను నిర్వహించనుందని, ఎంపికైన ఆటగాళ్లందరూ హాజరు కావాలని కోరింది. దులీప్ ట్రోఫీ రెండో రౌండ్‌లో ఆడడం వల్ల, అతను అందులో కూడా భాగం కాలేడు. దులీప్ ట్రోఫీ తొలి రౌండ్‌లో బెంగళూరులో ఇండియా ఎ, ఇండియా బి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఇండియా బి తరపున ఆడాడు. అతని జట్టు 76 పరుగుల తేడాతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఇండియా ఎని ఓడించింది. ఈ మ్యాచ్‌లో సర్ఫరాజ్ మొత్తం 55 పరుగులు చేశాడు. సర్ఫరాజ్ తొలి ఇన్నింగ్స్‌లో 35 బంతుల్లో 9 పరుగులు చేసి అవేశ్ ఖాన్‌కు బలి అయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో 36 బంతుల్లోనే 46 పరుగులు చేశాడు. ఇప్పుడు అతని జట్టు రెండో రౌండ్‌లో ఇండియా సితో తలపడనుంది. బంగ్లాదేశ్‌పై బరిలోకి దిగే భారత జట్టులో ఎవరుంటారోనని పెద్ద చర్చ మొదలైంది. ముఖ్యంగా సర్ఫరాజ్ ఖాన్, కేఎల్ రాహుల్ గురించి చర్చ జరుగుతోంది. మీడియా కథనాల ప్రకారం, తొలి టెస్టు మ్యాచ్‌లో సర్ఫరాజ్ స్థానంలో రాహుల్‌కు అవకాశం ఇవ్వనున్నారు. వాస్తవానికి ఈ ఏడాది చివర్లో ఆస్ట్రేలియాతో టీం ఇండియా 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. కేఎల్ రాహుల్‌కు విదేశీ పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. విదేశీ గడ్డపై కూడా మంచి ప్రదర్శన కనబరిచాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో అద్భుత సెంచరీ సాధించాడు. గాయపడక ముందు, అతను హైదరాబాద్‌లో తన చివరి టెస్టులో 86 పరుగులు చేశాడు.

# టీమిండియా వైస్ కెప్టెన్‌గా బుమ్రా?

జస్ప్రీత్ బుమ్రా స్థాయి ఏమాత్రం తగ్గలేదు లేదా అతని పాత్రకు ఎటువంటి ఢోకా లేదు. గతంలో లాగానే భారత జట్టు బౌలింగ్ విభాగానికి అధిపతి. ఏళ్ల తరబడి చేస్తున్న పని భవిష్యత్తులో కూడా చేయాల్సిందే. ప్రాణాంతకమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించడమే ఈ టాస్క్. వైస్ కెప్టెన్సీ ఈ లక్ష్యానికి అడ్డుగా ఉండదు. అంటే, బుమ్రా వైస్ కెప్టెన్‌గా కొనసాగినా, చేయకపోయినా అతని పని మారదు. బుమ్రాకు 31 ఏళ్లు నిండబోతున్నాయి. 2-3 సంవత్సరాలు హాయిగా ఆడతాడు. కానీ, రాబోయే 2-3 సంవత్సరాలలో మీరు అతను ప్రతి మ్యాచ్ ఆడటం చూడలేరు. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి పెట్టనున్నాడు. దీనికంటే ముఖ్యమైనది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్. వచ్చే ఏడాది జూన్‌లో లార్డ్స్‌లో ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తొలి రెండు ఫైనల్స్‌కు చేరిన తర్వాత కూడా భారత జట్టు విజయ కల నెరవేరలేదు. ఆ తర్వాత 2026లో టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. జస్ప్రీత్ బుమ్రా ఈ పెద్ద మ్యాచ్‌ల కోసం ఫిట్‌గా, తాజాగా ఉండటం చాలా ముఖ్యం. అందుకే అతను అన్ని మ్యాచ్‌లు ఆడుతూ



కనిపించడు. అతను అన్ని మ్యాచ్‌లు ఆడనప్పుడు వైస్ కెప్టెన్సీ బాధ్యత ఎందుకు తీసుకోవాలి? జస్ప్రీత్ బుమ్రా వైస్ కెప్టెన్ పాత్ర కంటే ఎక్కువ. అతను ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత ప్రాణాంతకమైన బౌలర్‌గా పేరుగాంచాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత నంబర్‌వన్ ఫాస్ట్ బౌలర్. ఓవరాల్ గా చూసినా.. అతని కంటే ఆస్ట్రేలియా ఆటగాడు జోష్ హేజిల్ వుడ్ మాత్రమే ముందున్నాడు. కాకపోతే బుమ్రాదే ఆధిపత్యం. ఈ జాబితాలో ఆర్ అశ్విన్ నంబర్ వన్ అని తెలిసిందే. బుమ్రా మూడో స్థానంలో ఉన్నాడు. బూమ్రాకు, హాజిల్‌వుడ్‌కి ఒకే రేటింగ్ పాయింట్ ఉంది. ఈ విషయం రోహిత్ శర్మకు తెలుసు. బుమ్రా ఉండటం ఎంత గొప్ప బలమో వారికి తెలుసు. అందుకే ఏ ఫార్మాట్‌లో ఉన్నా రోహిత్ శర్మ గుడ్డిగా నమ్ముతాడు. రోహిత్ శర్మ బుమ్రాకు కొంత బాధ్యతను అప్పగించడం చాలాసార్లు చూడొచ్చు. అతను దానికి అనుగుణంగా నడుచుకున్నాడు.

# తమన్నా.. రెండుసార్లు హార్ట్ బ్రేక్



కొన్నేళ్ల ముందు వరకు తమన్నా భాటియాకు సంబంధించి ఎఫైర్లు, బ్రేకప్ వార్తలేమీ వచ్చేవి కావు. ఆమె సౌత్ ఇండియన్ హీరోయిన్ ట్యాగ్‌తో కొనసాగినంత కాలం ఆ చర్చలే లేవు.కానీ ఇక్కడ కెరీర్ ఊపు తగ్గాక బాలీవుడ్‌కు వెళ్లి అక్కడ ఎక్కువ సినిమాలు, సిరీస్‌లు చేయడం మొదలయ్యాక ఈ తరహా వార్తలు ఊపందుకున్నాయి.బాలీవుడ్ హీరోయిన్ల గురించి ఇలాంటి చర్చలు ఎప్పుడూ ఉండేవే. తమన్నా కూడా ఆ కోవలోకే చేరింది. విజయ్ వర్మ అనే నటుడితో ఆమె రిలేషన్‌షిప్‌లోకి వెళ్లిన విషక్ష్యం వెలుగులోకి వచ్చింది. ఐతే ఇదంతా తాము కలిసి నటిస్తున్న వెబ్ సిరీస్ కోసం చేసిన స్టంట్ అనే చర్చ కూడా జరిగింది.కానీ ఆ సిరీస్ రిలీజయ్యాక కూడా తమన్నా, విజయ్ కలిసే కనిపిస్తున్నారు. ఈ క్రమంలో తమన్నా తన రిలేషన్‌షిప్స్ గురించి మాట్లాడుతూ.. ఇప్పటికే తాను రెండుసార్లు ప్రేమలో విఫలమైనట్లు ఓ ఇంటర్వ్యూలో చెప్పడం గమనార్హం. ‘‘ఇప్పటి వరకు నా గుండె రెండుసార్లు ముక్కలైంది. ఆ రెండు సందర్భాల్లోనూ నాకెంతో బాధగా అనిపించింది. టీనేజీలో ఉన్నపుడు తొలిసారి ప్రేమలో దెబ్బ తిన్నాను. ఒక వ్యక్తి కోసం మనకు నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని, కొత్త విషయాలు అన్వేషించాలని నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలబడలేదు. ఆ తర్వాత కొన్నేళ్లకు మరో వ్యక్తితో రిలేషన్‌షిప్‌లో ఉన్నా. కానీ అతను కూడా నాకు సెట్ కాదనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉ:డదు. అతను ఆ కోవకు చెందిన వాడే. అలాంటి వ్యక్తితో బంధం కొనసాగిస్తే ప్రమాదం అని అర్థమై దాన్ని ముగించేశా. అలా రెండుసార్లు నా హృదయం పగిలింది’’ అని తమన్నా చెప్పింది. ఐతే విఫలమైన పాత బంధాల గురించి చెప్పిందే కానీ.. ఇప్పుడు కొత్తగా విజయ్ వర్మతో రిలేషన్‌షిప్ గురించి మాత్రం తమన్నా ఏమీ మాట్లాడలేదు.



# ఈ టాక్‌తో ఆ వసూళ్లు.. నమ్మొచ్చా?

విజయ్ కొత్త సినిమా ‘ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం’ను తెలుగు ప్రేక్షకులు పూర్తిగా తిరస్కరించారు. విడుదలకు ముందే సరైన బజ్ తెచ్చుకోని ఈ చిత్రం.. బ్యాడ్ టాక్ కారణంతో తొలి రోజే సరైన వసూళ్లు రాబట్టలేకపోయింది. చెప్పుకోదగ్గ స్థాయిలో రిలీజైన తమిళ వెర్షన్‌తో కలిపినా తెలుగు రాష్ట్రాల్లో వచ్చిన వసూళ్లు రూ.3 కోట్ల లోపే. తొలి రోజు కాబట్టి ఆ మాత్రం వసూళ్లయినా వచ్చాయి. తర్వాతి రోజు నుంచి పరిస్థితి ఘోరంగా తయారైంది. శనివారం వినాయక చవితి, తర్వాతి రోజు ఆదివారం సెలవులను కూడా ఈ సినిమా ఉపయోగించుకోలేకపోయింది. ‘గోట్’ను తెలుగులో రిలీజ్ చేసిన మైత్రీ సంస్థకు గట్టి ఎదురు దెబ్బే తగిలింది. ‘గోట్’ మూవీ కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా సరిగా ఆడలేదు. ఉత్తరాదిన అయితే ఈ సినిమాను అస్సలు పట్టించుకోలేదు. యుఎస్‌లో తమిళ వెర్షన్ మాత్రమే బాగా ఆడింది. ఇక మిగిలింది తమిళనాడు వసూళ్లు మాత్రమే. ఐతే తమిళనాట ఉన్న మొత్తం థియేటర్లు వెయ్యి లోపే. అక్కడ ఎంత పెద్ద సినిమా అయినా ఆరేడొందల థియేటర్లలో రిలీజవుతుతందంతే. కాబట్టి తెలుగులో మాదిరి వీకెండ్లో భారీ వసూళ్లు వచ్చే అవకాశం ఉండదు. అయినా సరే.. ‘గోట్’ వసూళ్ల గురించి తమిళ ట్రేడ్ పండిట్లు ఇస్తున్న అప్‌డేట్స్ షాకింగ్‌గా ఉన్నాయి.తొలి రోజే వంద కోట్లు దాటేసిందన్నారు. ఇప్పుడు ఐదు రోజులకే రూ.300 కోట్ల మార్కును దాటేసినట్లు గొప్పలు పోతున్నారు. విజయ్ బాక్సాఫీస్ స్టామినా గురించి కొనియాడుతున్నారు. కానీ ఈ సినిమాకు వచ్చిన టాక్‌కు, వసూళ్లకు అసలు పొంతన కుదరడం లేదు. తమిళంలో సినిమా బెటర్‌గా పెర్ఫామ్ చేస్తుండొచ్చు కానీ.. మరీ ఐదు రోజులకే 300 కోట్లు అన్నది అతిశయోక్తిలాగే అనిపిస్తోంది.



# యువ హీరోతో సంయుక్తా మీనన్ రొమాన్స్

టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్  బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి BSS 12. ఈ ఏడాది జులైలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీని మహేశ్ చందు నిర్మిస్తున్నారు. ఈ సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సంయుక్తా మీనన్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆమెకు పాత్రకు సంబంధించిన స్టైలిష్, ట్రెండీ లుక్ విడుదల చేశారు. సంయుక్తా మీనన్ ఇందులో సమీర పాత్రలో నటిస్తున్నట్టు పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే టీం క్లారిటీ రానుంది. ఈ మూవీకి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నాడు. దాశరథి శివేంద్ర సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. సంయుక్తామీనన్ శర్వానంద్ 37లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. దియా లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.



# బేబమ్మ కోరుకున్న మలుపు దక్కేనా

ఎల్లుండి ఏఆర్ఎం విడుదల కానుంది. మలయాళ డబ్బింగ్ కావడంతో పాటు ప్రమోషన్లకు సరిపడా టైం లేకపోవడంతో ఉన్నంతలో పబ్లిసిటీ చేస్తున్నారు. ఇటీవలే ప్రెస్ మీట్, ప్రీ రిలీజ్ ఈవెంట్ రెండూ చేశారు. మల్లువుడ్ హీరో టోవినో థామస్ కి ఇక్కడ మార్కెట్ అంతంత మాత్రమే. 2018 ఎవరీ వన్ ఈజ్ ఏ హీరో బాగానే ఆడినా తనకంటూ ఇమేజ్ ఏర్పడలేదు. ఈ నేపథ్యంలో ఈ ప్యాన్ ఇండియా మూవీ ఏఆర్ఎంని మైత్రి మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. విశేషం ఏంటంటే ఇది ఆరేళ్లకు పైగా నిర్మాణంలో ఉన్న సుదీర్ఘమైన ప్రాజెక్టు. వివిధ కారణాల వల్ల లేటయ్యింది.ఇది టోవినో కన్నా ఎక్కువ కృతి శెట్టికి కీలకం. ఎందుకంటే ఉప్పెనతో పరిచయమై సెన్సేషనల్ డెబ్యూ అందుకున్నప్పుడు వరస అవకాశాలు క్యూ కట్టాయి. నాగచైతన్య, రామ్, నితిన్, సుధీర్ బాబు కోరి మరీ తమపక్కన జోడిగా వేయించుకున్నారు. కట్ చేస్తే అవన్నీ వాళ్ళ కెరీర్ లోనే అతి పెద్ద డిజాస్టర్స్ గా నిలిచాయి. దెబ్బకు కృతి స్పీడ్ తగ్గిపోయింది. తమిళం వైపు ఫోకస్ పెట్టడం మొదలుపెట్టింది. ఈలోగా ఏఆర్ఎం రూపంలో అదృష్టం తలుపు తట్టింది. ఒకవేళ ఇది కనక విజయం సాధిస్తే మలయాళంలో మంచి ఆఫర్లు దక్కించుకోవచ్చు. పైగా పెర్ఫార్మన్స్ స్కోప్ ఉన్న సినిమా. సో ఏఆర్ఎం తాను కోరుకున్న మలుపు ఇస్తుందో లేదో చూడాలి.

# మహేష్ బ్రాండ్ పవర్ అలాంటిది



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రభావం ప్రేక్షకుల్లో ఏ స్థాయిలో ఉంటుందో కొత్తగా చెప్పనక్కర్లేదు. కానీ కోట్లాది పారితోషికాలు ఇచ్చి బ్రాండ్ అంబాసడర్ గా నియమించుకుని యాడ్స్ చేసే సంస్థలు ఏ మేరకు లాభాలు గడిస్తాయోననే సందేహం సామాన్యుల్లో ఉండటం సహజం.ఎందుకంటే సినిమా వేరు, వ్యాపారం వేరు. ఒక హీరో చెప్పినంత మాత్రాన గుడ్డిగా ఏదైనా వస్తువు లేదా సేవలు కొనుగోలు చేసే కస్టమర్లు ఉండొచ్చు, ఉండకపోవచ్చు. కేవలం ఒక సెలబ్రిటీనే మొత్తం మార్చేస్తాడని గ్యారెంటీ లేదు. అయినా కూడా మహేష్ బాబు ఈ విషయంలో తన ప్రత్యేకతను నిలబెట్టుకున్నాడనే దానికి ఈ ఉదాహరణ చాలు. ఆన్ లైన్ బస్సు టికెట్లు అమ్మే యాప్ అభి బస్ గురించి అందరికీ తెలిసిందే. అయితే ఈ కంపెనీ మొదలైన తొలినాళ్ళలో అంతగా స్పందన ఉండేది కాదు. దీంతో కేవలం మార్కెటింగ్ చేస్తే సరిపోదని, ఏదైనా పెద్దగా ఆలోచించాలని భావించి ఒక నెంబర్ వన్ హీరో ద్వారా అయితే ప్రజలకు త్వరగా తమ గురించి తెలుస్తుందని 2016లో మహేష్ బాబుతో ఒప్పందం చేసుకున్నారు. అప్పటిదాకా రోజుకు 3 వేల టికెట్లు అమ్ముడుపోయే పరిస్థితి నుంచి ఏడాది తిరిగేలోపు రోజుకు 20 వేల టికెట్లకు పైగా అమ్ముకునే రేంజ్ కు చేరుకుంది. కామన్ మ్యాన్ కూడా సులభంగా గుర్తుపట్టేలా మహేష్ అభిబస్ ని చేరువ చేశాడు. ఇదంతా స్వయంగా అభిబస్ వ్యవస్థాపకుడైన సుధాకర్ రెడ్డి చిర్ర ఒక ఇంటర్వ్యూలో వెల్లడించడంతో బయటికి వచ్చింది.